## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 03 శనివారం, జూలై 27, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## పార్టీలే వేరు..

### ఆలోచనా విధానం ఒక్కటే

### రేవంత్, కేసీఆర్‌లపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ధ్వజం

న్యూఢిల్లీ: కాంగ్రెస్, బీఆర్ఎస్ లు.. పార్టీలే వేరు కానీ, నేతల ఆలోచనా విధానం మాత్రం ఒక్కటే అని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. రాష్ట్రంలో జెండాలు మారాయి తప్ప విధానాలు మార లేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ల తీరుపై విమర్శలు చేశారు. కేంద్ర బడ్జెట్‌పై అసత్యాలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లా డారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా రూ.26 వేల కోట్లు, గ్రాంట్స్ కింద రూ.21 వేల కోట్లపైన చూపించార న్నారు. ఈ రెండు కలిపితే రూ.50 వేల కోట్లు తెలంగాణకు వస్తుండగా.. మరి రాష్ట్రానికి ఏమిచ్చారని ఎలా ప్రశ్ని స్తున్నారని రఘునందన్ నిలదీశారు. 'నిధులు వచ్చుడో.. ఇద్దరం చచ్చుడో'అన్న వారు.. కేంద్రం తెలంగాణకు నిధులు ఇచ్చిందని తేలితే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ముక్కు నేలకు రాస్తారా? అంటూ సవాల్ విసిరారు. మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదన్న సీఎం, కేంద్రానికి డీపీఆర్ ఇచ్చారా? డీపీఆర్ ఇవ్వకుండా నిధులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కొండగల్‌కు రూ.5 వేల కోట్లు ఇచ్చుకున్న వారు కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడే హక్కు లేదన్నారు.

# 'స్థానిక' ప్రక్రియ వేగవంతం చేయండి

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం.. ఈసీఐ నుంచి ఓటర్ల జాబితా అందిన వెంటనే రంగంలోకి దిగాలి**

**రిజర్వేషన్లపై బీసీ కమిషన్ గడువులోగా నివేదిక ఇవ్వాలి.. సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష**

**అక్టోబర్ లేదా నవంబర్ చివర్లోగా ఎన్నికలు నిర్వహించే చాన్స్**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి కొత్త ఓటర్ల జాబితా అందిన వారంలోగానే ఆయా స్థానిక సంస్థలకు తగినట్లుగా ఓటర్ల జాబితాలు రూపొందించాలని చెప్పారు. రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి నిర్దిష్ట గడువులోగా బీసీ కమిషన్ సైతం తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఎన్నికల నిర్వహణకు ఉన్న అడ్డంకులు, ఎన్నికలు సత్వరం నిర్వహించడానికి ఉన్న అవకాశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టడానికి ఉన్న ఆటంకాలు ఏమిటని అధికారులను సీఎం ప్రశ్నించారు. దీంతో కొత్త ఓటర్ల జాబితా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలకు జాబితాలు పంపిందని, మనతో పాటు మరో ఆరు రాష్ట్రాలకు మరో వారంలోగా జాబితాలు పంపించనుందని వివరించారు. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వపరంగా కసరత్తు పూర్తయితే..అక్టోబర్ లేదా నవంబర్ చివర్లోగా ముందుగా పంచాయతీ, ఆ తర్వాత మండల, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ సమాచారం. సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు కె.కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకు ళాభరణం కృష్ణమోహన్‌రావు, సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, వేముల శ్రీనివాసులు, సంగీత సత్యనారాయణ, అజిత్‌రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితా ఆధారంగానే రిజర్వేషన్లు?

కులగణన ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా లెక్కించి, ఆయావర్గాల వారీగా స్థానిక రిజర్వేషన్ల ఖరారుకు చాలా సమయం పడుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. దీంతో ఇటీవలే ముగిసిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జారీ



చేసిన ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లు పూర్తి చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా ప్రజా పరిషత్‌లకు అనుగుణంగా ఓటర్ల జాబితాను రూపొందించి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాస్ట్ ఎన్యూమరేషన్ (కుల గణన) పద్ధతుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లపై స్పష్టత సాధించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో ఓటర్ల జాబితాను అనుసరించి ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభాపై ఒక అంచనాకు రావడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురవుతాయా అన్నది కూడా పరిశీలించనున్నట్టు తెలిసింది. కాగా వారం రోజుల్లో తాజా ఓటర్ల జాబితాలు అందగానే, వాటి ప్రాతిపదికన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రక్రియలో భాగంగా బీసీ కమిషన్ ఆధ్వర్యంలో తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో బహిరంగ విచారణ పద్ధతుల్లో అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తారు. ఇవి ముగిశాక రాష్ట్ర స్థాయిలో అన్ని పార్టీలు, సంఘాలతో నిర్వహించే అఖిలపక్ష భేటీల్లో తుది నిర్ణయం తీసుకోనున్నారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత ఎన్నికల తేదీలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం స్పష్టతనిస్తుంది. ఆ వెంటనే ఎస్ఈసీ ఎన్నికల నిర్వహణ కసరత్తును ప్రారంభించి, నెలన్నర, రెండునెలల వ్యవధిలోనే ప్రక్రియను పూర్తి చేయనుంది.



## ఆ రైతుల సమస్యలు పరిష్కరించండి

హైదరాబాద్: రుణమాఫీ కాలేదని అనేక మంది రైతులు ఆవేదన చెందుతున్నారని, దీన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని 'ఎక్స్'వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారని, ఏడు నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు రైతుల్ని వేధిస్తున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు పంట రుణాన్ని రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని తెలిపారు. రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నామని, తక్షణమే పరిష్కరించాలని హరీశ్‌రావు కోరారు.

# 'మత్తు' మాటలవి!



**మద్యం అమ్మకాల పరిమాణం తగ్గి.. ప్రభుత్వానికి ఆదాయం పెరిగితే కుంభకోణమా?**

**బాగా మందు తాగిన వ్యక్తి కూడా నీలా అబద్ధాలు ఆడడు**

**ప్రస్తుతం చలామణిలో ఉన్న బ్రాండ్‌లకు అనుమతులు ఇచ్చింది బాబే**

**రాష్ట్రంలో 20 డిస్టిలరీలుంటే అందులో 14కు 2014%-%19 మధ్య అనుమతులు**

**మిగిలినవి అంతకు ముందు ప్రభుత్వంలో ఏర్పాటు**

**మా ప్రభుత్వంలో కొత్తగా డిస్టిలరీలకు అనుమతివ్వలేదు**

అమరావతి: 'చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడే 14 డిస్టిలరీలకు అనుమతులిచ్చారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు, మేం అధికారంలో ఉన్నప్పుడు, ఇప్పుడు ఆ డిస్టిలరీల నుంచే మద్యం సరఫరా అవుతోంది. అయితే మా హయాంలో విషం అయిన మద్యం.. చంద్రబాబు హయాంలో అమృతం అవుతుందా?' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శ్వేతపత్రం పేరుతో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారని ధ్వజమెత్తారు. 2014%-%19 మధ్య లిక్కర్ అమ్మకాల్లో ఏటా 15 శాతం వృద్ధి నమోదైందన్నారు. ఈ లెక్కన 2018%-%19 నాటికి 3.84 కోట్ల కేసుల మద్యం విక్రయించారని చెప్పారు. దీన్ని బట్టి పరిశీలిస్తే 2023%-%24 నాటికి లిక్కర్ విక్రయాలు గణనీయంగా పెరగాల్సి ఉండగా 3.2 కోట్ల కేసుల లిక్కర్ అమ్మకాలు తగ్గాయన్నారు. 2018%-%19లో 2.77 కోట్ల కేసుల బీర్లు అమ్ముడు పోతే, తమ ప్రభుత్వంలో 2023%-%24లో 1.12 కోట్ల కేసులు మాత్రమే విక్రయించామని చెప్పారు. దీన్ని బట్టి కమీషన్లు, లంచాల కోసం అధిక పరిమాణంలో మద్యం విక్రయాలను ఎవరు పెంచారో ప్రజలు గమనించాలని విజప్తి చేశారు. మద్య నియంత్రణ చర్యల్లో భాగంగా షాక్ కొట్టేలా ధరలను పెంచడంతో విక్రయాలు తగ్గినప్పటికీ ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని స్పష్టం చేశారు. నాణ్యత లేని మద్యం సరఫరా చేసి, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీశామని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో చలామణిలో ఉన్న బ్రాండ్‌లన్నింటికీ 2014%-%19 మధ్య బాబు పాలనలోనే అనుమతులిచ్చారని మీడియాకు వివరించారు.

# ఏపీ.. అప్పులకుప్ప

**మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లు.. ఏడాదికి చెల్లించాల్సిన అసలు, వడ్డీ 71,881 కోట్లు**

అమరావతి, జూలై 26 : జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జాడే లేదు. పాత పథకాలకే పేర్లు, అమలు తీరు మార్చి 'బటన్' నొక్కడం మినహా పెద్దగా చేసిందేమీ లేదు. అయినా అడ్డగోలుగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మొత్తం అప్పులు రూ.9.74 లక్షల కోట్లు! తేలాల్సిన లెక్కలు ఇంకా చాలా ఉన్నాయి. జగన్ ఐదేళ్ల విధ్వంసకర పాలనలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై శుక్రవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఇంకా తవ్వాల్సినవి ఉన్నాయని, పూర్తి సమాచారం రాలేదని తెలిపారు. అప్పులు, బకాయిల వివరాలు అసలూ వడ్డీ చెల్లింపులు, పెండింగ్ బిల్లులు తదితర వివరాలు వెల్లడించారు. పెండింగ్ బిల్లులు మొత్తం రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. 2024-25లో అప్పుల అసలు, వడ్డీ కలిపి రూ.71,881 కోట్లు చెల్లించాలని తెలిపారు. విభజన నష్టాలు, ఆ తర్వాత టీడీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిన తీరు, 2019 తర్వాత వైసీపీ హయాంలో రాష్ట్రం వెనుకబడ్డ తీరును చంద్రబాబు వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజలు సలహాలు ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అరాచకాలు, ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి చంద్రబాబు మాటల్లోనే...



### నిధులు మళ్లించి.. పన్నులు పెంచి

విభజన తర్వాత తలసరి ఆదాయం ఏపీలో రూ.93,903కు తగ్గింది. తెలంగాణలో ఒక్కసారిగా రూ.1,24,104కు చేరుకుంది. తర్వాతి ఐదేళ్లూ తెలంగాణతో సమానం అయ్యేందుకు ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించే ప్రయత్నం చేశాం. పట్టిసీమ లిఫ్ట్ వల్ల ఇరిగేషన్‌కు రూ.44,000 కోట్ల ఆదాయం వచ్చింది. పోలవరం కోసం రూ.15,364 కోట్లు ఖర్చు చేశాం. 2019లో కూడా మేము అధికారంలోకి వచ్చుంటే ఇప్పటికే అమరావతి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా మారి ఉండేది. 7 లక్షల మంది ఉద్యోగులు అమరావతిలో ఉండేవారు. 3 నుంచి 4 లక్షల కోట్ల ఆస్తి అమరావతితో వచ్చేది. 2014-19 మధ్య తలసరి ఆదాయం 13.2శాతం పెరిగింది. ఇప్పుడు విద్యుత్ రంగంలోనే అప్పులు రూ.1.29 లక్షల కోట్లకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు మళ్లించారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, పన్నులు, ఇసుకపై పన్నులు పెంచారు. ప్రస్తుతం అప్పు రూ.9.74 లక్షల కోట్లకు చేరింది. తలసరి అప్పు రూ.1,44,336కు చేరింది. టీడీపీ హయాంలో ఇది రూ.74,790గా ఉండేది.



# యువతకు కాగడా అందించే తరుణం

- అధ్యక్ష బరినుంచి తప్పకోవడంపై బైడెన్ వివరణ
- దేశం కోసమే తన నిర్ణమని వివరణ

అమెరికా అధ్యక్ష ఎన్నికలు-2024 రేసు నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించిన అనంతరం ప్రెసిడెంట్ జో బిడెన్ తొలిసారి బుధవారం స్పందించారు. అమెరికా మార్గదర్శకత్వాన్ని యువతరానికి అందిస్తున్నానంటూ ఆయన వ్యాఖ్యానించారు. యువ గళాలకు కాగడాను అందించాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ మేరకు అమెరికన్లను ఉద్దేశించి 'ఓవల్ ఆఫీస్' నుంచి ఆయన చారిత్రాత్మకమైన ప్రసంగం చేశారు. డెమొక్రాటిక్ పార్టీని, దేశాన్ని ఏకం చేసేందుకే తాను 2024 ఎన్నికల నుంచి వైదొలగుతున్నట్టు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్యం సంరక్షణ అన్నింటి కంటే ముఖ్యమైనదని, నవతరానికి కాగడాను అందించడమే ఉత్తమ మార్గం అని తాను నిర్ణయించుకున్నానని, అమెరికాను ఐక్యం చేయడానికి అదే ఉత్తమ మార్గమని ఆయన అన్నారు. కష్టపడే సామర్థ్యం ఉన్న వైస్ ప్రెసిడెంట్ కమలా హారీస్ డెమొక్రాటిక్ పార్టీ ప్రెసిడెన్షియల్ నామినీగా ఎంపికయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. డొనాల్డ్ ట్రంప్‌తో పోల్ డిబేట్‌లో జో బైడెన్ వెనుకబడడం, ఆ తర్వాత ట్రంప్‌పై హత్యాయత్నం నేపథ్యంలో ఎన్నికల రేసు నుంచి తప్పుకోవాలంటూ డెమొక్రాటిక్ శ్రేణులు బైడెన్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చాయి. దాదాపు రెండు వారాల తర్వాత ఆయన రేసు నుంచి వైదొలిగారు. దీంతో భారతీయ మూలాలు ఉన్న కమలా హ్యారీస్ రేసులోకి వచ్చిన విషయం తెలిసిందే. అమెరికా రాజకీయాల్లో ప్రతీకారాలకు ముగింపు పలకాలని, దేశం కంటే ఏ నియంతృత్వం, నిరంకుశం ఎక్కువ కాదు అంటూ బైడెన్ పవర్ ఫుల్ ప్రసంగం ఇచ్చారు. యువ గళాలకు, సరికొత్త నేతలకు సమయం సమయం ఆసన్నమైందని, ఆ సమయం ఇదేనని అన్నారు. కాగా జీవితంలో అత్యంత కీలక ప్రసంగం చేస్తున్న సమయంలో ఆయన కుటుంబ సభ్యులు ఓవల్ కార్యాలయంలో ఆయన ముందు కూర్చొని విన్నారు. ఆయనకు సపోర్టుగా అక్కడే ఉన్నారు. భార్య జిల్ బైడెన్, కూతురు యాష్లే, కొడుకు హంటర్ ఉన్నారు. ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన వద్దకు వెళ్లి ఆప్యాయంగా చేతులు పట్టుకున్నారు. బిడెన్ మనవరాళ్లు కూడా ఓవల్ ఆఫీస్‌కు వచ్చారు. అధ్యక్షుడు జో బైడెన్ ప్రసంగంపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష నామినీ డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. వండి వార్చిన జో బిడెన్ ఓవల్ ఆఫీస్ ప్రసంగం అర్థమైంది. చాలా చెడ్డగా ఉందని ట్రంప్ అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కాగా అధ్యక్ష ఎన్నికలకు ఫిట్ కాని వ్యక్తి అధ్యక్షుడిగా మాత్రం ఎలా కొనసాగుతారని, వైగొలగాలంటూ రిపబ్లికన్ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అధ్యక్షుడిగా పనిచేయడానికి ఆయన తగినవాడు కాదని అంటున్నారు. విమర్శలకు జో బైడెన్ సమాధానం ఇచ్చారు. తాను కుంటివాడిని కాదని, పదవిలో ఉన్నంత కాలం ఆర్థిక వ్యవస్థ, కీలకమైన విదేశాంగ విధాన సమస్యలపై పని చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో తాను అధ్యక్షుడిగా పని చేయడంపై దృష్టి పెడతానని చెప్పారు.కాగా బిడెన్ లేకుండానే అమెరికా ఎన్నికల ప్రచారం జరుగుతోంది. డెమొక్రాటిక్ పార్టీ నామినీగా కమలా హ్యారీస్‌కు పార్టీ ప్రతినిధుల మద్దతు లభిస్తుండడంతో ఆమె ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడి పోరాటం

- రాజకీయాలకు అతీతంగా కలసి నడవాల్సిందే
- తెలంగాణ అభివృద్ధి ఎజెండగా ముందుకు సాగాలి



తెలంగాణ ప్రజా ప్రయోజనాల కోసం అంతా కలసికట్టుగా పోరాడుదామని అసెంబ్లీలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు జ్ఞానోదయం కావాలి. తమిళనాడు లాగా ప్రయోజనాల విషయంలో కలసికట్టుగా పోరాడాలి. రాజకీయ విబేదాలను పక్కన పెట్టి పోరాడాలి. ఇప్పటికైనా తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి. రాజకీయాల కతీతంగా, జీ హుజూర్ రాజకీయాలు పక్కన పెట్టి, రాష్ట్ర అవసరాల కోసం స్వార్థంతో పట్టుదలగా కృషి చేయాలి. అప్పుడే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. నిధుల కేటాయింపులు జరుగుతాయి. ఈ బడ్జెట్ తెలంగాణను విస్మరించిందన్న విసయాన్ని ముందుగా అన్ని పార్టీలో రాజకీయాలకు అతీతంగా అంగీకరించాల్సిందే. తెలంగాణకు సంబంధించి ప్రత్యేక కేటాయింపుల విషయంలో పూర్తిగా నిరాశ కల్పించింద నడంలో సందేహం లేదు. ఏపీకి అదనంగా నిధులు ఇచ్చినందుకు అభ్యంతరం లేదు. ఎపిని ఆదుకోవాల్సిందే. అదే సందర్భంలో తెలంగాణను కూడా ఆదుకోవాల్సిందే. విలీన మండలాలపైనా ఎలాంటి ప్రతిపాదనా ప్రకటించలేదు. బడ్జెట్ సందర్భంగా ఏపీకి చెందిన కేందరమంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ఎంపీలు వాళ్ళ రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులు చంద్రబాబునాయుడు సమర్థతో తెచ్చారని చెప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు కూడా ఈ రాష్ట్రానికి సంబంధించి కేంద్రమంత్రులు, అధికార పార్టీ ఎంపీలు మాట్లాడాలని కోరుకోగలగాలి. మేమంతా సమర్థంగా సమిష్టిగా పోరాడి నిధులు తెచ్చుకోగలిగామని చెప్పుకోవాలి. బండి సంజయ్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కేటాయింపుల్లో అన్యాయం గురించి ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ తరహాలో బిజెపి కూడా తమ విధానం ప్రకటించాలి. తెలంగాణ వారిగా మనమంతా ప్రశ్నించాల్సిందే. పెదవి విప్పక పోతే నష్టం జరుగుతూనే ఉంటుంది. రాష్ట్ర ప్రయోజనాలను, ప్రత్యేకించి రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటినందున హామీలపై పోరాడాల్సిందే. కేంద్రమంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఉండి కూడా, ఈసారి తెలంగాణ నుంచి బీజేపీకి ఎన్నడూ లేనంత ఆదరణ దొరికినా కూడా కేంద్రమంత్రులు, ఎంపిలు మాట్లాడకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ఎనిమిదిమంది ఎంపీలను గెలిపించిన ప్రజలు గర్వపడేలా ఎంపీలు ప్రత్యేకంగా తమ రాష్ట్రానికి ఏమైనా సాధించారో చెప్పడలగాలి. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పన్నుల్లో వాటా రావడం వేరు. కేంద్ర ప్రాయోజిత పథకాలు ఎవరున్నా లేకున్నా వస్తాయి. కానీ కేటాయింపుల్లో మాత్రం పోరాడాల్సిందే. కేంద్ర వ్యవహారశైలి, తెలంగాణ పట్ల వారి వైఖరి ఈ ఒక్క బడ్జెట్‌తో స్పస్టం అయ్యింది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రంతో సఖ్యత నెరపలేదని అంటున్నవారు.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సఖ్యతగా ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో కిషన్ రెడ్డి లాంటి వారు చెప్పాలి. సిఎం, మంత్రులు కలసికట్టుగా పలువరు వినతిపత్రాలు సమర్పించినా లాభం లేకుండా పోయింది. అందుకే ఇప్పుడు కేంద్రంపై పోరాటంలో రాజకీయాలు అతీతంగా కలిసి రావాలని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు సరైనదిగానే భావించాలి. రేవంత్‌రెడ్డి ఇప్పుడు దక్షిణాది ప్రస్తావన తెచ్చి, మిగతా రాష్ట్రాలకు జరుగుతున్న విసయాన్ని దేశం దృష్టికి తెచ్చారు. ఇవన్నీ ఇలావుంటే ఘనంగగా చెప్పుకుంటున్న బడ్జెట్ ద్వారా ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. వికసిత భారత్‌లో ప్రతిరోజూ ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించే ప్రయత్నాలపై మాట్లాడలేదు. మొత్తంగా రాష్ట్ర ప్రయోజాల విషయంలో అంతా ఒక్కటే అన్న నినాదం రావాలి. కాలసి పోరాడాలి. అప్పుడే మన ప్రయోజనాలు నెరవేరుతాయి.

## ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తల్లీ కుమారుడు ఆత్మహత్య

ఆర్థిక ఇబ్బందులతో తల్లీకుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నగరంలోని చైతన్యపురి పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. కొత్తపేటలోని ఎస్ఆర్ కాలనీలో తల్లి గంజి పద్మ (40), కుమారుడు వంశీ (18) అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. పద్మ భర్త శివ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో బుధవారం రాత్రి పద్మ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. తల్లి మృతిని తట్టుకోలేక కుమారుడు వంశీ కూడా ఉరివే-సుకుని చనిపోయాడు. సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఏపీలోని ఒంగోలుకు చెందిన వీరి కుటుంబం కొన్నేళ్లుగా ఎస్ఆర్ కాలనీలో ఉంటోంది.

## పాఠశాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

వర్షకాలం మొత్తం పారిశుధ్య పనులు పటిష్టంగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు.ఇంద్రనగర్ కు చెందిన జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాహెర్ ను స్కూల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఉన్న వంట గదులను, బాత్రూంలను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు.పాఠశాలలో సమస్యలు ఉంటే వెంటనే పంపించాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మోహన్, ఎంపీడీవో, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, అనిల్,అశోక్,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థూలకాయంతో గుండెపై ప్రభావం

## ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిందే



స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబకాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లు వ్యాయామం అలవాటు చేసుకోవాలి.

## లారీని ఢీకొన్న బైక్.. ముగ్గురు యువకుల దుర్మరణం

సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంది మండలం తునికిళ్ల తండా శివారులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. నాందేడ్ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న లారీని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే చనిపోయారు. మృతులను పుల్కల్ మండలం గంగోజీపేటకు చెందిన సందీప్, నవీన్, అభిషేక్‌గా గుర్తించారు. ఈ ముగ్గురూ అక్షయపాత్రలో డెలివరీ బాయ్స్‌గా పని చేసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. పోలీసులు వెంటనే చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## అటవీ సంపదను పునరుద్ధరించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్కడ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం మొక్కలు పెంచే వన సంరక్షణ పథకాన్ని అమలు చేస్తోంది.



# విశ్వబ్రాహ్మణ పురోహిత అర్చక సంఘం ఎన్నిక

జనసముద్రం న్యూస్

విశ్వబ్రాహ్మణ అర్చక మహబూబాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం అధ్వరంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్నటువంటి ఫంక్షన్ హాల్లో ఎన్నికలు నిర్వహించడం జరిగాయి ఎన్నికలలో నూతన కార్యవర్గం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ దూది కట్ల ప్రకాశాచార్యులు ప్రధాన కార్యదర్శి గుండోజు వాసుదేవా చార్యులు కోశాధికారి పత్తిపాక కుమారస్వామి గారు ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగినది నూతన కార్యవర్గానికి విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం తరపున విశ్వబ్రాహ్మణ పురోహితులకు సన్మానించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్య అతిథులు బ్రహ్మశ్రీ రామడుగు నరసింహాచార్యులు.బ్రహ్మశ్రీ గుండోజు నాగార్జున చార్యులు. బ్రహ్మశ్రీ కారేపూడి కృష్ణమూర్తి. బ్రహ్మశ్రీ ఇటికెల విశ్వ ప్రకాశా చార్యులు. దోనోజు పరిపూర్ణా చార్యులు.సమ్మి సనాతన చార్యులు. విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘాలు పాల్గొన్నారు..



## నాభిశిల (బొడ్రాయి) పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:26)

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి పునర్ ప్రతిష్ట చివరి రోజు కార్యక్రమానికి సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిలతో కలిసి కొలుకులజగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను సన్మానించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ బొడ్రాయి కార్యక్రమాన్ని నిర్వహించిన మైసమ్మ నగర్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పిల్లి ఆంజనేయులు. రవీందర్ రెడ్డి. బ్రహ్మానందం చారి. కురుమారెడ్డి. హనుమాన్ చారి. మనోహర్ చారి. మహేందర్. ముఖేష్. సత్య రెడ్డి. సంతోష్. గణేష్.నని.సంతోష్ కుమార్. . సంపత్ రెడ్డి.పాపిరెడ్డి. అప్పిరెడ్డి. కమిటీ సభ్యులు పాల్గొన్నారులి



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:26)

124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని తులసి నగర్ కాలనీలో ముప్పై లక్షల రూపయులు నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, సి హెచ్. భాస్కర్, యాదగిరి, సంగమేష్, మల్లేష్ గౌడ్, రమేష్, జనార్ధన్, నవీన్ రెడ్డి, గుప్త, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అడవి కుక్కను కాపాడిన ఆటవి శాఖ గ్రామస్తులు

ఖానాపూర్ నియోజకవర్గం(జన సముద్రం న్యూస్) జూలై 26

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ బంగారు తండా గ్రామంలో అడవి కుక్క శివారు లోనీ బావిలో పడింది వర్షానికి వాగులో కొట్టుకొచ్చి అకస్మాత్తుగా ఊరి చివరన ఉన్న బావిలో పడింది బావిలో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అడవి కుక్కను చూసి గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు తెలియజేశారు అటవీశాఖ అధికారులు రాగానే గ్రామస్తులతో కలిసి అడవి కుక్కని ప్రాణాలతో బయటకు తీసి అడవిలోకి వదిలారు

# సీతారామ ప్రాజెక్టుకు త్వరగా పనులు పూర్తి చేయాలి

## పోతినేని సుదర్శన్ రావు

కామేపల్లి జనసముద్రం జులై26 :- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 687 కోట్లు రూపాయలు నిధులు భూసేకరణ నష్టపరిహారం కు కూడా సరిపోవని రాష్ట్ర బడ్జెట్ సవరించి రెండు వేల కోట్లకు పెంచి సత్వరమే ప్రాజెక్టు పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం కామేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గ కృష్ణ అధ్యక్షతన జరిగిన కామేపల్లి, కారేపల్లి మండలాల రైతు సదస్సులో సుదర్శన్ మాట్లాడుతూ 2005 డిసెంబర్ 31న శంకుస్థాపన చేసిన దుమ్ముగూడెం ప్రాజెక్ట్ ప్రారంభంలోనే రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ గా విడిపోయి నష్టం జరిగిందని రుద్రంకోట పోలవరం ముంపు ప్రాంతంలో ఆంధ్రాకు వెళ్లడంతో 2014లో కేసీఆర్ ప్రభుత్వం రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ విలీనం చేస్తూ సీతారామ ప్రాజెక్టుగా 2016 లో తిరిగి శంకుస్థాపన చేశారని అన్నారు .శు క్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు పేరు అన్యాయం జరిగిందని సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి 4:30 లక్షల ఎకరాల నూతనయకట్టుకు ఇప్పటికే సాగు అవుతున్న2 .5 లక్షల ఎకరాల సాగరాయకట్టుకు స్థిరీకరణ కోసం 2000 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ లో కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అందుకు జిల్లా మంత్రులు ముగ్గురు ప్రయత్నం చేయాలని కోరారు.తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా డిజైన్లు మారుతున్న తప్ప రైతులు జీవితాల్లో మార్పు మాత్రం రావడం లేదని కేంద్ర రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో రైతులు కేంద్రంగా ఉపన్యాసాలు ఉన్నాయి తప్ప నిధులు కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు సీతారామ ప్రాజెక్ట్ పాపకొల్లు గుట్టల దగ్గర త్రవ్వకాలు నిలుపుదలయ్యాయి దీనివలన కామేపల్లి కారేపల్లి రఘునాధపాలెం మండలాలకు సాగునీరు సమీపంలో అందే పరిస్థితి లేదని తక్షణమే ఆగిపోయిన పనులు పునరుద్ధరణ చేయాలని



డిమాండ్ చేశారు భూనిర్వాసితులకు ఖమ్మం జిల్లాలో తీరని అన్యాయం జరుగుతుందని అందునా సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు 10 లక్షల 50 వేలు ఎకరాకు పరిహారం అందించే అవార్డు ప్రకటించడం చట్ట విరుద్ధమని అన్నారు రైతులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఏన్కూర్ కామేపల్లి భూనిర్వాసితులకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 680 కోట్ల రూపాయలు భూసేకరణకు కూడా సరిపోవని మిగతా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు.సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు కామేపల్లి కారేపల్లి మండలాల్లో సాగుభూములు అన్నిటికి అందించాలని అందుకు అవసరమైన డిజైన్ ఏర్పాటు చేయాలని రైతుల్లో ఉన్న భయాందోళన తొలగించాలని డిమాండ్ చేశారు ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సొసైటీ మాజీ చైర్మన్ చిదంబర రావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరావు కాంగ్రెస్ మండల నాయకులు గోపిరెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అచ్చయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి లాతాదేవి, పండితాపురం మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు ఈ సదస్సులో రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం కార్యదర్శి వజ్జా రామారావు కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, కారేపల్లి సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర నిర్వాసిత సంఘం నాయకులు బాలాజీ, వెంకన్న మల్లంపాటి శ్రీనివాసరావు, లక్ష్మయ్య,ముళ్ళ పండగ కొండయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బడ్జెట్ లో గ్రేటరకు పుష్కలంగా నిధులు

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:26)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024 లో జీహెచ్ఎంసి హైదరాబాద్ నగర అభివృద్ధికి నిధులు కేటాయించిన సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు .ఏ.రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రివర్యులు .బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ..లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు..అందులో భాగంగానే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్ మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిదేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ప్రభుత్వం నిజంచేసిందని,ప్రజలకు అభివృద్ధిని మరింత చేరువ చేసేందుకు,సిటీ అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు బడ్జెట్లోరు.10వేల కోట్లు..మౌళికవసతులకు రు.3,065 కోట్లు..హెచ్ఎండిఏకు రు.500కోట్లు..మెట్రో విస్తరణకు రు.600కోట్లా భారీ నిధులు కేటాయించిందని అన్నారు..ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు



అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్..ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా రవీంద్రనాథ్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా వి రవీంద్రనాథ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. హుజురాబాద్ ఇన్చార్జి డిపో మేనేజర్ గా గత కొన్ని నేలాలుగా హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లు కొనసాగుతుండగా, పూర్తిస్థాయి డిపో మేనేజర్ గా మంచి ర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న వి రవీంద్రనాథ్ ను హుజురాబాద్ డిపో మేనేజర్ గా బదిలీ చేయగా ఆయన శుక్రవారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఆర్టీసీ డిపోను లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తానని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అన్ని వర్గాల వారిని కలుపుకొని డిపో అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. హుజురాబాద్ డిపో నుండి ఏ ఏ ప్రాంతాలకు బస్సు సౌకర్యం అవసరం ఉంటుందో ఉద్యోగులను, కార్మికులను, నాయకులను, ప్రజలను అడిగి తెలుసుకుని తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతకుముందు ప్రజల నుండి వచ్చిన వినతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన ప్రతి చోటికి బస్సును తిప్పేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు సంస్థ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసీ డిపోను రీజియన్ లోనే కాక రాష్ట్రంలోనే ముందువరుసలో నిలపాలని డిఎం సూచించారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రనాథ్ ను ఆర్టీసీ ఏడీఎం సత్యనారాయణ, టిఐ2



ఎల్ సారయ్య, ఉద్యోగులు టిఎస్ సింగ్, రాములు, అశోక్, రెడ్డి, ఉపేందర్, కిషోర్, రవీందర్, తదితర సిబ్బంది ఆయనను కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.




## కార్పోరేట్ స్కూల్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

### మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.

మిర్యాలగూడ పట్టణం.జూలై 26.(జనసముద్రం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా విధనాన్ని మెరుగు పరిచే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి లక్ష్యంగా కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రతీ నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకి నిధులు విడుదల చేయాలని కోరడంతో నల్గొండ జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు అధికారులతో కలసి పాఠశాలను సందర్శించి పాఠశాల ఉపాధ్యాయులతో మరియు విద్యార్థులతో కలిసి వారి అవసరాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్స్ కి పోటీగా రూపు దిద్దేందుకు కోటి రూపాయల ప్రత్యేక నిధులను మంజూరు చేశామని ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అంటారు,అదే ఉద్దేశంతో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలి అనే లక్ష్యంతో మేము ఈ పాఠశాలను ఎంచుకోవడం జరిగిందని అన్నారు,పాఠశాలలో కావాల్సిన లైబ్రరీ,కంప్యూటర్ లాబ్,సైన్స్ లాబ్ మరియు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పోటీ పడే విధంగా తీర్చి దిద్దుతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## మా మీద కోపం రైతుల మీద చూపించకండి

### కాలేశ్వరంలోని లక్ష్మి పంప్ హౌస్ ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలి

### అసెంబ్లీ సమావేశాల్లోపు నీళ్లు ఇవ్వకపోతే రైతులతో వచ్చి పంపులు ఆన్ చేస్తా

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

(జనసముద్రం న్యూస్ హుజురాబాద్ నియోజకవర్గం)

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తో పాటు మా అందరిపై కోపం ఉంటే మా మీదే చూపించాలి తప్పా రైతుల మీద కాదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గ రైతులకు నీళ్లు అందగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష్మి పంప్ హౌస్ వద్ద 17 పంపులు రెడీగా ఉన్నాయని వెంటనే పంపులను ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. కాలేశ్వరం నుండి లక్ష్మి పంప్ హౌస్ వెంటనే ఆన్ చేసి మిడ్ మానేరుతో పాటు ఎల్ఎండి నింపినట్లయితే హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో నీళ్లు అందుతాయి అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా వరకు రైతులు వేల ఎకరాల్లో నాట్లు వేసి ఉన్నారన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు కోదాడ వరకు ఈ నీళ్లు అందుతాయి అన్నారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి అయ్యే లోపు పంప్ హౌస్ లు ఆన్ చేయకపోతే అసెంబ్లీ తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులందరినీ తీసుకువచ్చి పంప్ హౌస్ ఆన్ చేసి మిడ్ మానేరు, ఎల్ఎండి నింపుతామని హెచ్చరించారు.



## బైరోజు నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన నల్లమోతు సాంబశివరావు

మిర్యాలగూడ మండలం.జులై 26.(జనసముద్రం న్యూస్): మిర్యాలగూడ మండల పరిధిలోని జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బైరోజు క్రాంతి కుమార్ తండ్రి అయిన బైరోజు నర్సయ్య(95 సంవత్సరాలు)వృద్ధాప్యం చే స్వర్గస్తులయినారు, విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోదరుడు నల్లమోతు సాంబశివ రావు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగడా సంతాపాన్ని తెలియజేశారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్,ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తీరంశెట్టి కోటేశ్వరరావు,రవి,బిఆర్ఎస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



## బోనాల సందర్భంగా శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో ఘనంగా జరిగిన చండీ హెూమం

మల్కాజ్గిరి జన సముద్రం న్యూస్ జూలై 26:మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో గల శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహా చండీ హెూమం ఘనంగా నిర్వహించారు .వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వార్లను దర్శించుకుని మహా చండీ హెూమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హెూమం సామగ్రి ఇప్పించిన దాత మల్కాజిగిరి నివాసి గోక సతీష్ కుమార్, తో పాటు అన్నదానం చేయించిన దాతలు శ్రీమతి సువర్ణ లక్ష్మి , నమిత లు అమ్మవార్లను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు అందరూ సహకరించాలి. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.

మిర్యాలగూడ పట్టణం.జులై 26.(జనసముద్రం న్యూస్):

నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్స్ హెూల్ సెల్ వ్యాపారులు మరియు మార్కెట్ లోని కూరగాయలు మరియు పలు వ్యాపారులు ఆగస్టు 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని మరియు అమ్మకాలను పూర్తిగా తగ్గించాలని 7వ తేది వరకు మార్కెట్ లో ప్లాస్టిక్ కవర్ అనేది లేకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు,ఆగస్టు 15 వ తేది వరకు మిర్యాలగూడ నియోజకవర్గం పూర్తి ప్లాస్టిక్ కవర్ల రహితంగా మారాలని దాని కోసం మాతో పాటు వ్యాపారులు కూడా సహకరిస్తే అందరం కలసి మిర్యాలగూడ నియోజకవర్గం పర్యావరణ పరిరక్షణలో భాగం అవ్వాలి అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు ఉచిత హ్యాండ్ రైటింగ్ క్లాసులు - విద్యారత్న అవార్డు గ్రహీత హుస్సేన్.

పినపాక, జనసముద్రం న్యూస్, జూలై 26.ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఉచితంగా హ్యాండ్ రైటింగ్ క్లాసులో నిర్వహిస్తున్నామని విద్యారత్న అవార్డు గ్రహీత హుస్సేన్ తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలం, ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత హ్యాండ్ రైటింగ్ క్లాసులు క్లాసులు ప్రారంభించారు. వివేకానంద ఉచిత గ్రూప్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి, చెన్నారెడ్డి కోరడంతో ఈ క్లాసులు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.వివేకానంద ఉచిత గ్రూప్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగానే హ్యాండ్ రైటింగ్ క్లాసులు నేర్పుతున్నామని, రెండు నెలల పాటు ఉచితంగా హ్యాండ్ రైటింగ్ క్లాసులు నేర్పుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సమ్మయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూలై 26 ప్రజా ప్రభుత్వంలో ప్రజారంజక బడ్జెట్

### ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జులై 26:ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎర్రోళ్ల చైతన్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్కతుర్తి హర్షం వ్యక్తంచేశారు.గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించిన ఎర్రోళ్ల చైతన్య ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు.నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు.ప్రజా సంక్షేమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా,అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను సీఎం రేవంత్ రెడ్డి అద్భుతమైన బడ్జెట్ ను రూపకల్పన చేశారని అన్నారు. రైతులను రాజులను చేయాలనే లక్ష్యంతో రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు. విద్యా, వైద్యం, మౌళిక వసతులకు ఎక్కువ నిధులను కేటాయించారని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఎక్కువ నిధులు కేటాయింపు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి గారికి, మరియు రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి %ు% మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి అభినందించాల్సింది పోయి ప్రతిపక్షపార్టీలు విమ్మర్శలు చేయడం సరైంది కాదన్నారు.వేల కోట్ల రూపాయలను అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత పాలనతో ఆదాయం వైపు తీసుకెళ్ళి, 2లక్షల91వేల159 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టడం సాధారణ విషయం కాదన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

### బీసీల ఆత్మ గౌరవం దెబ్బతీసిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్

### బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు బడ్జెట్ ను సవరించి

### బీసీలకు విద్యార్థులను నిధులు కేటాయించాలి...

జనసముద్రం యాదాద్రి భువనగిరి ప్రతినిధి:ు భువనగిరి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు స్సీఎం ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, గుండెబోయిన శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొమ్మ దహనం నిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఏవి కిరణ్ కుమార్, బట్టు రామచంద్రయ్య, టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జంగం పాండు, కౌన్సిలర్ భగత్, సిరిపంగా సుభాష్ తుమ్మేటి మహేష్, ముఖ్య నాయకులుగా వందలాది మంది విద్యార్థులతో నిరసనగా ప్రిన్స్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం ధర్నా నిర్వహించారు అఖిలపక్ష నాయకులకు పోలీసులకు మధ్య వివాదం తలెత్తడంతో ధర్నా ఉధృతంగా మారింది వారు మాట్లాడుతూ బీసీలకు బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించడం దుర్మార్గం 60 శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో 2% నిధులు కేటాయించడం దుర్మార్గం ఈ సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వం బీసీలే ఊపిరి అని చెప్పి అధికారంలోకి వచ్చాక బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచాక బీసీలను విస్మరించడం అన్యాయమన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి బీసీలకు అధిక సంఖ్యలో నిధులు కేటాయించి విద్యార్థులకు రావాల్సిన బడ్జెట్ను ఇవ్వాలన్నారు 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో 85 కోట్లున్న బీసీలకు కేంద్ర ప్రభుత్వం 3300 కోట్లు కేటాయించడం దుర్మార్గం అన్నారు దోపిడి పీడన



వివక్షకు గురవుతున్న జాతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందన్నారు ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ విద్యా వైద్య రంగాలలో అవకాశాలు కల్పించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బడ్జెట్ను సవరించి న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జనగం పాండు, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, కౌన్సిలర్ భగత్, తిరుపంగా సుభాష్, తుమ్మేటి మహేష్, గుండెబోయిన శంకర, నాకోటి నాగేష్, చిన్న, రమాదేవి, ఉషారాణి, భాస్కర్, వినయ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు

## భారతదేశం కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన సైనికులకు ఘనంగా నివాళులు

జనసముద్రం యాదాద్రి భువనగిరిజిల్లా ప్రతినిధి,యాదాద్రి భువనగిరి జిల్లా బాబు జగ్జీవన్ రావు చౌరస్తా కార్గిల్ విజయ్ దివాస్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నాం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ పురపాలక సంఘం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అలాగే పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ టౌన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్ మాట్లాడుతూ ఇది భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు కార్గిల్ం యుద్ధంలో దేశం కోసం తమ0 ప్రాణాలను త్యాగం చేసిన భారత సైనికులు ధైర్య సాహసాలకు నివాళులు అర్పిస్తున్నాం పాకిస్తాన్ పై దేశం సాధించిన విజయాన్ని కూడా గుర్తు చేస్తుంది రాష్ట్ర కాంగ్రెస్ సేవ దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ దేశం కోసం సరిహద్దుల్లో ప్రతికూలన పరిస్థితులు ఎదురుకుంటూ తమ ప్రాణాలను తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజల కోసం రక్షణగా నిలుస్తూ తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశం కోసం కార్గిల్ యుద్ధం అమరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పిస్తూ ఉన్నాం మాజీ టౌన్ ప్రెసిడెంట్ బి సుకుంట్ల సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశపు కోసం సరిహద్దుల్లో మంచుకొండల్లో చలి అనక వాననక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ దేశం కోసం విరచిత పోరాటం చేస్తూ మన సైనికులు జమ్ము కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాల పాకిస్తాన్ సైనికులు మరియు ఉగ్రవాదులు చొరబడిభూభాగం భారత సాయుధ దళాలు తిరిగి స్వాధీనం చేసుకుందికార్గిల్ విజయ్ దివాస్ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన భారత సైనికులకు ధైర్య సాహసాలు లకు నివాళులర్పిస్తూ ఉన్నాం ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ప్రెసిడెంట్ సామల రవీందర్ భువనగిరి



అసెంబ్లీ ఇన్చార్జ్ ఎండి వాజిద్ భువనగిరి టౌన్ ఇంచార్జ్ సోమరవీందర్ రెడ్డి కౌన్సిలర్స్ వీరపాక నరసింహ పడిగెల ప్రదీప్ కరంకొండ వెంకటేష్, వడిచెర్ల కృష్ణ యాదవ్ మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి సాల్వేర్ ఉపేందర్ ఎండి హమీద్ కొల్లూరు రాజు తాడూరు నరసింహ గ్యాస్ చిన్న నరాల జంగయ్య నాకోటి రాము ఉడుత సిద్దులు వేషాల రాజు రాగిరి నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ మన రాజన్న %శీ% చిందం కిష్టయ్య. తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రామకృష్ణ.

పినపాక, జనసముద్రం న్యూస్ ,జూలై 26.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలపరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో వైద్య మరియు పంచాయతీ రాజ్ శాఖల ఆద్వర్యంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో రఘువరపు రామకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ ఇంట్లో నుండి వెలువడే వ్యర్థాలను ఖాళీ ప్రదేశాలు, కాలువల్లో పడి వేయడం వలన వర్షాకాలంలో వర్షపు నీరు వ్యర్ధాలలో చేరి దోమలు ఉత్పత్తి అయ్యే ప్రదేశాలుగా మారతాయని, దీనివలన సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.ఈ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతి శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని, ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరి బోండాలు,టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు ఇళ్ల పరిసరాలలో ఉంచకూడదని, మన ఇళ్లల్లో రోజువారి ఉత్పత్తి అయ్యే వ్యర్ధాలను పంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి అందజేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది నీరు నిల్వ ఉన్నగుంటలను గుర్తించి ఆయిల్ బాల్స్, తేమోపాస్ స్ప్రేయింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. ఉమామహేశ్వరరావు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, పంచాయతీ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్: కల్వకుర్తి నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజి ఎంపిపి.సిఎల్. శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు అమనగల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బస్ స్టాండ్ ఆవరణలో యూత్ అధ్యక్షుడు. వడ్డే వెంకటేష్ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మున్సిపాలిటీ బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు. పత్యనాయక్, యూత్ వింగ్ అధ్యక్షుడు. వడ్డే వెంకటేష్. ఎంపీటీసీ కుమార్,పంతునాయక్, సర్పంచ్ శ్రీను నాయక్, నాయకులు గుత్తి బాలస్వామి,వెంకటయ్య,విజయ్ రెడ్డి,రమేష్ నాయక్, భాస్కర్, ప్రసాద్,శ్రీశైలం యాదవ్, శివ కుమార్,నిరంజన్,బాల కుమార్ గౌడ్, మణికంత, లింగం గౌడ్,ఆనంద్,సతీష్,యాదయ్య,ముజాహిద్,రాము,శ్రీరాములు,రాజు వివిధ మండలాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

జనసముద్రం న్యూస్, పినపాక, జూలై 26.

పినపాక మండల పరిధిలోని జానంపేట జిల్లా పరిషత్ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామ అభివృద్ధి కమిటీ, పీజీ హెడ్మాస్టర్ కారం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు తమ వంతు బాధ్యతగా వారికి సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పీడీ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని, ఎక్కడ పని చేసిన వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవరావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులను వెంటనే విడుదల చేయాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి.



జన సముద్రం న్యూస్, మణుగూరు ,జూలై 26.గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథ) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.శు క్రవారం వివిధ గ్రామపంచాయతీలను సందర్శించి, పంచా యతీల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక గ్రామ పంచా యతీలలో నిధులు లేకపోవడం వలన ట్రాక్టర్ల కిస్తీలు కూడా కట్టలేక, డీజిల్ పోయలేని పరిస్థితి, ట్రాక్టర్ల రిపేరు చేయించలేక, మల్టీ పర్పస్ వర్కర్స్ కు, స్కావెంజర్స్ కు నెలల తరబడి జీతాలు చెల్లించలేని పరిస్థితి, బ్లీచింగ్ పౌడర్ కొనలేక, చిన్న చిన్న పనులు కూడా చేయించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. నీతులు చెప్పే పాలకులు పంచాయతీలకు నెలలు, సంవత్సరాల తరబడి నిధులు విడుదల చేయకపోతే ఎలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు.వర్షాకాలం సీజన్ కావడం వలన రహదారుల వెంట సైడ్ కాల్వలు తీయుట, బ్లీచింగ్ చల్లుట, చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయించవలసిన పరిస్థితి ఉంటుందని ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోతే పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.



## ఎబివిపి ఆధ్వర్యంలో "రాష్ట్ర ప్రభుత్వ" దిష్టి బొమ్మ దహనం

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.అమనగల్లు రాజీవ్ గాంధీ చౌరస్థలో రాష్ట్రం లో పెండింగ్ ఉన్నటువంటి 7000 కోట్ల ఫీజ్ రియాంబర్స్మెంట్ ను విడుదల చెయ్యాలని అమనగల్లు ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ మాట్లాడుతూ. 7000 కోట్ల ఫీజ్ రియాంబర్స్మెంట్స్ విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు, మరియు మెగా డీఎస్సీ నీ ప్రకటించాలని.. అలాగే ఫీజ్ నియంత్రన చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో..రాష్ట్ర నాయకులు లందం మల్లేష్, ఎబివిపి నాయకులు. .ఏడవల్లి అంజి, చిన్నంచెట్టి మల్లేష్, గండికోట విజయ్, సిద్ధు, ప్రసాద్, టాఘుర్, చరణ్ రాకేష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు....




## బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం

జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :\ భువనగిరి మండల అధ్యక్షుడు చిర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ విచ్చేయడం జరిగింది అలాగే మండల ఇన్చార్జ్ శ్యాంసుందర్ రెడ్డి విచ్చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాశం భాస్కర్ మాట్లాడుతూ గత ఎంపీ ఎలక్షన్లో పార్టీ గెలుపుకై అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి గ్రామ కార్యకర్తలనుంచి అధ్యక్షులు,%ౚ%మండల%ౚ% జిల్లా రాష్ట్ర నాయకులందరికీ జిల్లా పార్టీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి వివిధ వార్డ్ మెంబర్లలో గెలుపుకై వారు దిశనిర్దేశం చేశారు అలాగే నరేంద్ర మోడీ గారు చేసిన అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ మనం అందరం కలసి కట్టుగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం పనీ చేయాలనీ చెప్పారు. అలాగే కార్గిల్ యుద్ధ సమయంలో వీరమరణం పొందిన అమరవీరుల జవాన్లకు నివాళులర్పించి వారికోసం రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు దూసరి శ్రీకాంత్ గౌడ్ నాయకులు బుగ్గ దేవేందర్ క్యాసాని శ్రీనివాస్ వడ్డే పోయిన వెంకటేశం మట్ట ఆంజనేయులు కొత్తపెల్లి శేఖర్ బూరుగు మణికంఠ సాధినేని ఉపేందర్ మండల ఉపాధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ కంటం కిషోర్ వెంకటేష్ ఎనబోయిన మహేష్ గునుగుంట్ల నగేష్ పడమటి మాణిక్యం రెడ్డి రాళ్ల బండి వెంకటేష్ తెల్బూరి రాములు గాదె శేఖర్ ధరణికోట నరసింహ దూసరి గణేష్ ఎంకర్ల రవి శెట్టి వంశీ కర్ణాకర్ మోహన్ రెడ్డి అలుగునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

**బీసీల ఆత్మ గౌరవం దెబ్బతీసిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్**

**బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించారు**

**-బడ్జెట్ ను సవరించి బీసీలకు పేద విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే, ఎంపీలను గెలవుట్ చేస్తాం మిల్టెంట్ ఉద్యమాలు చేస్తాం-అఖిలపక్షం**



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్,గుండెబోయిన శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దిష్టిబొమ్మ దహనం నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఏవి.కిరణ్ కుమార్,బట్టు రామచంద్రయ్య,బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జనగాం పాండు,కౌన్సిలర్ భగత్,సిరిపంగా సుభాష్ తుమ్మేటి మహేష్,ముఖ్య నాయకులుగా వందలాది మంది విద్యార్థులతోలి నిరసనగా ప్రిన్స్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం ధర్నా నిర్వహించారు .అఖిలపక్ష నాయకులకు పోలీసులకు మధ్య వివాదం తలెత్తడంతో ధర్నా ఉధృతంగా మారింది వారు మాట్లాడుతూ బీసీలకు బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించడం దుర్మార్గం 60 శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో 2% విధులు కేటాయించడం దుర్మార్గం ఈ సిగ్గులేని రాష్ట్ర ప్రభుత్వం బీసీలే ఊపిరి అని చెప్పి అధికారంలోకి వచ్చాక బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచాక బీసీలను విస్మరించడం అన్యాయమన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి బీసీలకు అధిక సంఖ్యలో నిధులు కేటాయించి విద్యార్థులకు రావాల్సిన బడ్జెట్ను ఇవ్వాలన్నారు.77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో 85 కోట్లున్న బీసీలకు కేంద్ర ప్రభుత్వం 3300 కోట్లు కేటాయించడం దుర్మార్గం అన్నారు. దోపిడి పీడన వివక్షకు గురవుతున్న జాతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందన్నారు ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ విద్యా వైద్య రంగాలలో అవకాశాలు కల్పించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బడ్జెట్ను సవరించి న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్,బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఏవి.కిరణ్ కుమార్,బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ జనగాం పాండు,సామాజికవేత బట్టు రామచంద్రయ్య,కౌన్సిలర్ భగత్, తిరుపంగా సుభాష్, తుమ్మేటి మహేష్,గుండెబోయిన శంకర,నాకోటి నాగేష్,చిన్న, రమాదేవి, ఉషారాణి, భాస్కర్,వినయ్,సుమన్ తదితరులు పాల్గొన్నారు

## విద్యా రంగానికి వివక్షత చూపించిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో విద్య రంగానికి మొండిచేయి

**ఎన్నికల్లో గ్యారెంటీల గారడితో విద్యార్థులను బురడీ కొట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కనీసం ఇస్తానన్న 15% నిధులు ఇవ్వకుండా 7.3% శాతం కేటాయించడం శోచనీయం**



జన సముద్రం న్యూస్ జులై 28 కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర బడ్జెట్ లో విద్యార్థులను మోసగించిందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో వారు మాట్లాడుతూ... 25 తారీఖున గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 7.31% తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో 2024 - 2025 వార్షిక బడ్జెట్ 2,91,159 కోట్లతో ప్రవేశ పెట్టింది. దీనిలో విద్యారంగానికి కేవలం 21,292 కోట్లు అంటే 7.3% శాతం మాత్రమే కేటాయించారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా విద్యా రంగానికి బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ పార్టీ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యారంగానికి బడ్జెట్లో 15% శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు ఇంత తక్కువ నిధులు మాత్రమే కేటాయించడం శోచనీయమని అన్నారు. వీరు కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోవు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక వేంటిలేషన్ పై ఉన్నాయి. ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం ప్రత్యేకమైన గ్రాంట్లు విడుదల చేయాల్సింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ను సవరించి విద్యారంగానికి కనీసం 30% శాతం నిధులు కేటాయించాలని నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సిద్ధు, ప్రకాష్, దినేష్, మహేందర్, అఖిల్, ప్రమోదర్, రాజేష్, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు స్థలాలు కేటాయించండి



జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, జులై 26, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, మరియు జూనియర్ కాలేజీలకు, ఐబి సమీపంలో సులబ్ కాంప్లెక్స్ లకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సల్వాజి మహేందర్ రావు, గట్టు మురలీధర్ రావు,సూరం రవీందర్ రెడ్డి, పేరం శ్రీనివాస్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశామని తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలో జూనియర్ కళాశాల గతంలో మంజూరైనప్పటికీ అది కో ఎడ్యుకేషన్ కాకుండా బాలికల జూనియర్ కళాశాల మంజూరు అయిందని అది క్యాన్సల్ చేసి మరలా కో ఎడ్యుకేషన్ మంజూరు చేయాలని,అలాగే మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలకు వెంటనే స్థలం కేటాయించాలని గతంలో పలుమార్లు పాఠశాల సిబ్బంది స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోపలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన కేటాయించలేదని అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని పిల్లలు చదువుకునే పాఠశాల లకు త్వరగా స్థలాలు కేటాయించాలని, అద్దె భవనాల్లో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవని, తాండూర్ ఐబి చౌరస్తాలో సులబ్ కాంప్లెక్స్ లేక ప్రయాణికులు స్థానిక వ్యాపారస్తులు వివిధ గ్రామాల నుండి బుధవారం,శనివారం సంతకు వచ్చేవారు సైతం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. అసెంబ్లీ సెషన్స్ అయిపోగానే వస్తానని సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారని అన్నారు.



## రైతులతో కలిసి వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ మండలం.జులై 26.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులతో కలిసి వరి నాట్లు వేశారు,మరో రైతు పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేశారు,అనంతరం రైతులతో కలిసి మాట్లాడుతూ అందరికీ లక్ష రూపాయల రుణమాఫీ వచ్చిందా అని అడిగి తెలుసుకున్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.శాసనసభ్యులు ఇలా వచ్చి పొలంలో దిగి నాట్లు వేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## కేంద్ర మంత్రిని కలిసిన రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర నాయకులు

జన సముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :-కేంద్ర హెూమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ను ఢిల్లీలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సమస్యలపై విషయాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, రాష్ట్ర కోశాధికారి నాగరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ రాష్ట్ర నాయకులు రాజయ్య, జుకా రెడ్డి తో పాటు ఇతరులు పాల్గొన్నారు,

## ప్రజా ఆమోదయోగ్యం ఉన్న బడ్జెట్ రాష్ట్ర బడ్జెట్: వేడమ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) జూలై 26 అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల నిక్షేమానికి పెద్ద పీట వేసిందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు రాష్ట్ర బడ్జెట్ ప్రజా ఆమోద్యయోగ్యంగా ఉందని అన్నారు బడ్జెట్ పై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వాక్యాలను ఆయన ఖండించారు



## సమస్య ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్)

వీణవంక మండలంలోని లసుమ్మక్కపల్లి , నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల తుమ్మ చెట్లు విరిగి రోడ్డుపై పడిపోగ, అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో చెట్లను తొలగించి, శుభ్రం చేశాడు.రోడ్ల పైన పలు చెట్లు విరిగిపోయి ప్రధాన రహదారి పైనే పడిపోవడంతో వాటిని తీసేవారు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. గ్రామంలో పరిపాలన కొనసాగిస్తున్న సరైన దృష్టి సారించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే మాదిరిగా ఈదురుగాలులకు విరిగిన చెట్లు ఎక్కడపడితే అక్కడే ఉండిపోయాయి. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయవలసిన నాయకులు పట్టించుకోవడం లేదు.యువ నాయకుడు ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో, శుభ్రం చేయించాడు, అదేవిధంగా సొంత గ్రామంలో చనిపోయిన కుటుంబాలకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తున్నాడు.



## వేలంపాటను నిర్వహించిన ఆలయ అధికారులు..

దామరచర్ల మండలం.జులై 26.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని వాడపల్లి గ్రామం నందు గల శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి దేవస్థానం నందు కొబ్బరికాయలు,పూజా సామాను మరియు లడ్డు,పులిహోర అమ్ముకొనుటకు1-8-2024 నుండి 31-7-2025 వరకు బహిరంగ వేలం పాటను ఆలయ అధికారులు మరియు భక్తుల సమక్షంలో నిర్వహించారు,అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త చైర్మన్ కొందుటి సిద్దయ్య మాట్లాడుతూ ఇట్టి బహిరంగ వేలం పాటకు 30 మంది హాజరు కాగా 22 మంది డిపాజిట్ కట్టి వేలంపాట నందు పాల్గొన్నారు,అలాగే వేలంపాటలో కొబ్బరికాయలు,పూజా సామాను అమ్ముకొనుటకు 5 లక్షల 60 వేల రూపాయలకు దామరచర్ల గ్రామానికి చెందిన నిన్నే పోయిన రాజు తండ్రి పిచ్చయ్య దక్కించుకున్నారని అన్నారు,అలాగే లడ్డు,పులిహోర అమ్ముకొనుటకు గాను 4 లక్షల 75 వేల రూపాయలకు దామరచర్ల గ్రామానికి చెందిన కాచిరాజు నాగేశ్వరరావు తండ్రి కిషన్ రావు దక్కించుకున్నారని తెలిపారు.ఇట్టి వేలంపాటలో ఆలయ మేనేజర్ కే మృత్యుంజయ శాస్త్రి మరియు అనిమిరెడ్డి,వరలక్ష్మి,లలిత,తిరుమల్ రెడ్డి,బ్రహ్మం,సర్వయ్య,సాంబశివరావు,తరుణ్ మరియు భక్తులు పాల్గొన్నారు.



## వర్షాలు వరదల కారణంగా భక్తుల రాక తగ్గి పనులు లేక భద్రాచలం దివ్య శ్రీ సీతా రామ క్షేత్రంలో స్నాన ఘట్టాల వద్ద ఖాళీగా కూర్చున్న పురోహితులు

జనసముద్రం జూలై 26 బ్యూరో చీఫ్ టి . జి ఏ.పీ జోరున వర్షాలు, గోదావరి వరదల కారణంగా భద్రాచలం దివ్య క్షేత్రానికి యాత్రిక భక్తుల రాక తగ్గి నది.ఈ కారణంగా పుణ్య గోదావరి నది వద్ద స్నాన పూజాది కాలు, గంగ పూజలు, పితృ కార్యములు చేసుకొనే భక్తులు లేక గోదావరి స్నాన ఘట్టాల వద్ద గత పది 10 రోజులుగా పనులు లేక ఖాళీగా కూర్చుని వరద తగ్గాలని గంగామాతను ప్రార్థిస్తున్న బ్రాహ్మణ పురోహితులు.



## బిజెపి గిరిజన మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్లో వినతి పత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో గిరిజనుల డిమాండ్లపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల బహిరంగ సభలో గిరిజన డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ఇస్తానని చెప్పి మోసపూరిత వాక్యాలు,వాగ్దానాలు ఇచ్చి మరచిపోయిండు అదేవిధంగా నిన్న జరిగినటువంటి అసెంబ్లీ బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం జరిగింది అదే కాకుండా గిరిజనులకు 12% రిజర్వేషన్ ఎన్నికల హామీలు ఇచ్చి ఈరోజు మరిచిపోయి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇవ్వకుంటే రాబోయే అసెంబ్లీలో గిరిజన డిమాండ్లకు బిల్లు పెట్టని ఎడల అసెంబ్లీ ముట్టడిస్తామని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్,గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్,ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్,ఉపాధ్యక్షుడు అశోక్ నాయక్,ఉపాధ్యక్షుడు తార్య నాయక్,బిచ్చ నాయక్,బాలు నాయక్, యాదాద్రి మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, బీజేవైఎం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి కార్యాలయంలో రైతు నాయకుల సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు నాయకుల సమావేశం నిర్వహించారు.బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు.తెలంగాణ బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తిలో.... పండిన కూరగాయలకు భలే గిరాకీ

### ఆటోలలోనూ, తమ సొంత వాహనాల్లో వచ్చి తీసుకువెళ్లి... రోజురోజుకు పెరుగుతున్న ప్రజా అదరణ



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 26 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోగవర్నమెంట్ ఎండిఓ ఆఫీసు వద్ద... ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇన్ స్ట్యూషన్ బిల్డింగ్ ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్ బి. ఉషారాణి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం, శుక్రవారం రోజున మండల సమాఖ్య ఆఫీస్ దగ్గర, మిగిలిన రోజులలో బంగ్లమిట్ట, అనంత రాజు పేట, బొజ్జా వారి పల్లి గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ ద్వారా పండించిన ఆకుకూరలు సిరి కూర, పాల కూర, గోంగూర,తోట కూర,చుక్క ఆకు, ఆటిక మాడ ఆకు, పుదీన, కొత్త మిరి, కరి వేపాకు, మునగ ఆకు,వంగ ,పచ్చి మిర్చి, పండు మిర్చి, బెండ, టమోటో, ముల్లంగి, గోరు చిక్కుడు, సొర, బీర, కాకర, మునగ కాయలు, బొప్పాయి, కర్బుజ, అరటి రకాల ఉత్పత్తులతో గత ఏడు నెలల నుండి స్టాల్ నీ ఏర్పాటు చేయించి రైతులకు, స్థానిక డిపార్ట్ మెంట్ ఆఫీసర్స్, మహిళలు పాల్గొని స్టాల్ నీ సందర్శించడముతో రోజు రోజుకి ఉత్పత్తుల అమ్మకాలకు పెరిగి ఆన్లైన్ ద్వారా కాయగూరలను డోర్ డెలివరీ అందించే స్థాయికి తీసుకు వెళ్ళడం తో అందరికి అవగాహన కల్పిస్తూ, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు బలే గిరాకీ రావడమే కాకుండా ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందించడంతో సిబ్బందికి కొనుగోలు దారులు అభినందనలు తెలిపారు రైతులకు అందుబాటులో ఉండి ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్, ద్వారా 365 రోజులు రైతులకు ప్రతి రోజూ ఆదాయం తీసుకొనే మోడల్స్ వేయించి రైతుకు గిట్టుబాటు ధరలు తో రైతు పొలము దగ్గర మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించడ తో ప్రకృతి వ్యవసాయ రైతులు సిబ్బందికి అమ్మకాలు సులభతరం అవుతుందని సిబ్బందికి సంతోషాన్ని వ్యక్తం చేశారు అవగాహన కార్య క్రమాలు చేపట్టి పురుగు మందులు వాడుతున్న రైతులను గుర్తించి వారిని కూడా ప్రకృతి వ్యవసాయం చేయించే విధంగా సిబ్బంది కృషి చేస్తున్నామని ఐబిపిఆర్పి ఉషారాణి తెలిపారు

# తిరుపతిలో... పెద్ద రెడ్డి ఇంటి ముందున్న రోడ్డును బ్లాక్ చేసి గేట్లు పెట్టడం

### తెలంగాణలో కేసీఆర్... తిరుపతిలో పెద్ద రెడ్డి.... దొరల లాగా బ్రతకాలనుకున్నారు

### తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి విషయంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 26 జన సముద్రం న్యూస్ తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణంలోని, పెద్దిరెడ్డి ఇంటి ముందు రోడ్డుకు అడ్డంగా పెట్టిన గేట్లు తీసేయాలని (తెరిచి ఉంచాలని) .. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఆ గేట్లను మూసివేయకూడదని.. ఒకవేళ పెద్దిరెడ్డి ఆస్తికి భద్రతాపరమైన సమస్యలు ఉంటే.. రక్షణ కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని కోర్టు సూచించింది. ఆ దరఖాస్తును పరిశీలించి, నిబంధనల మేరకు అధికారులు చర్లు తీసుకోవాలని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వులు తాజాగా బయటకు వచ్చాయి.తిరుపతిలోని మారుతీనగర్ నుంచి రాయల్‌నగర్ మెయిన్ రోడ్డులో రెండు వైపులా.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గేట్లు ఏర్పాటు చేసి అటువైపు ప్రజల్ని అనుమతించలేదు. ఈ వ్యవహారంపై జనసేన పార్టీ నేత కిరణ్‌రాయల్‌తో పాటు కార్యకర్తలు, ప్రజలు ధర్నాకు దిగారు.. ఆ గేట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మున్సిపల్ అధికారులను పెద్దిరెడ్డి ఇంటి గేట్లపై నివేదిక అడిగారు. అప్పుడు అధికారులు ఆదేశాలను పరిశీలిస్తే.. తిరుపతిలోని 18వ డివిజన్లోని మారుతీనగర్-రాయల్ నగర్‌ను కలిపేందుకు సీసీ రోడ్డు వేస్తున్నట్టు రూ.9.55లక్షలు.. రూ.9.50లక్షలతో రెండు విడతలుగా నామినేటెడ్ కింద టెండర్ అప్పగించారు. స్థానికులు వినతి మేరకు రాయల్‌నగర్ నుంచి మారుతీనగర్‌ను కలుపుతూ రోడ్డు వేస్తున్నట్లు కార్పొరేషన్ రికార్డులో నమోదు చేసినట్లు గుర్తించారు.ఈ వ్యవహారంపై పెద్దిరెడ్డి కుటుంబం ఈ నెల 8న హైకోర్టును ఆశ్రయించింది. ఆ స్థలంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును, రక్షణ కోసం నిర్మించిన గేటును తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని.. కార్పొరేషన్ నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మించారని, అందుకు ఖర్చు చేసిన మొత్తాన్ని తాము చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని కోర్టుకు తెలిపారు. ఈ వివరాలను పరిగణలోకి తీసుకున్న కోర్టు.. పిటిషనర్ల ప్రైవేట్ ఆస్తి విషయంలో తొందరపాటు చర్యలు వద్దని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెల 10కి కేసు విచారణను వాయిదా వేశారు. అయితే ఈ నెల 10న ప్రభుత్వం తరఫున లాయర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు.. ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా.. పెద్దిరెడ్డి ఇంటి దగ్గర గేట్లు మూసివేయకుండా చూడాలని హైకోర్టు ఉత్తర్వుల్ని సవరించింది. ప్రతివాదులు కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయడానికి 4 వారాలకు కేసు విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈ నెల 15న ఉత్తర్వులు వచ్చాయి.. అయినా సరే పెద్దిరెడ్డి ఇంటి గేట్లు మాత్రం ఓపెన్ చేయలేదని స్థానికులు చెబుతున్నారు. మరి కొత్తగా వచ్చిన కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.




## ఆగష్టు 4,5 తేదీల్లో జిల్లా కేంద్రంలో సీపిఐ పార్టీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాలు

జనసముద్రంన్యూస్, జులై 26, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం మరియు జిల్లా జనరల్ బాడీ సమావేశాలు ఆగస్టు 4, 5 తేదీలలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో 4వ తేదీన కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జరుగును. ఆగస్టు 5వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా జనరల్ బాడీ సమావేశం నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ లోని షాదీ ఖానాలో జరుగును. కావున పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి నియోజకవర్గ కార్యదర్శులు మండల కార్యదర్శులు బాధ్యత తీసుకొని పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులందరినీ 5వ తేదీ జిల్లా జనరల్ బాడీ సమావేశములో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ సమావేశమునకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్ ,కామ్రేడ్ కే.వి.వి ప్రసాద్ హాజరుకానున్నారు. కావున సభ్యులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ కోరారు.



## టీడీపీ నాయకుని కుమార్తె ఓణీల ఫంక్షన్ కి హాజరైన యాగంటి

జనసముద్రం న్యూస్, జులై 26 ,పల్నాడు జిల్లా,మాచర్ల మండలం.మండలంలోని అలుగురాజుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు తన్నీరు మల్లయ్య కూతురు గౌతమి ఓణీల ఫంక్షన్ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ డీలర్లకు బఫర్ సంకటం



జన సముద్రం న్యూస్,26 జూలై, అనంతపురం. రాష్ట్రం లో ప్రభుత్వం మార గానే ఏ పార్టీ అధికారంలో ఉంటే. ఆ పార్టీ మద్దతు దారులు రేషన్ దుకాణాలను దక్కించు కోవడం అనవాయితీగా వస్తోంది. అదే తరహాలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పలువురు డీలర్లు మారారు రేషన్ షాపులు దక్కించు కునేందుకు పోటీ తీవ్రస్థాయిలో నడిచింది. అవకాశంచిక్కించుకున్నవారు సంబర పడ్డారు. కానీ “ ఆనందం ఎక్కువసేపు నిల వలేదు. మొదటి నెల లోనే వారికి బఫర్ షాక్ సినిమా కనిపిస్తోంది. ఆగస్టు నెలలో పంపిణీ చేయాల్సిన కోటాలో భారీగా కోత పడుతోంది. ఆన్లైన్ రికార్డుల ప్రకారం జిల్లా లోని మెజార్టీ రేషన్ దుకాణాల్లో బియ్యం మిగులు రూపుతోంది. అదిపోనూ మిగిలిన కోటాను మాత్రమే పౌరసరఫరాల శాఖ డీలర్లకు పంపేందుకు సిద్ద మైంది. ఆన్లైన్లో ఉన్న మిగులు నిల్వలు రేషన్ దుఖాణాలలో వాస్తవంగాలేవు దీంతో తక్కువ బియ్యాన్ని కార్డు దారులకు ఎలా పంచాలో తెలియకకొత్త డీలర్లు తలలు పట్టుకుంటున్నారు.అనంతపురం జిల్లా కేంద్రం అనంతపురం రూరల్ మండలంలో వున్న రేషన్ దుకాణాలు ఉన్నాయి. అనంతపురం అర్బన్ పరిధిలో 55, రురల్ మండలం పరి దిలో 77 దుకాణాలు ఉన్నాయి. గత నెల వరకూ వైసీపీ నాయకులు డీలర్లు వ్యవహరించాడు. కార్డుదారులకు రేషన్ పంపిణీ చేశాడు. ప్రభుత్వం మారడంతో రేషన్‌దుకాణాలు టీడీపీ వారికి వచ్చాయి. ఇంత వరకు బాగానే ఉన్నా.. వైసీపీ నాయకులు పోతూ పోతూ బఫర్ స్టాకును చూపించాడు. ఒక్కొక్క షాపులో కనీసం పది క్వింటాళ్లకు పైగా బవర్ స్టాక్ ఉన్నట్లు సమాచారం. మరికొన్నింటిలో 30 నుంచి వంద క్వింటాళ్లకు బఫర్ స్టాక్ ఉంది. ముఖ్యంగా అనంతపురం రూరల్ మండలం లో కళ్యాణదుర్గం రోడ్డు లో రేషన్ షాపు నెంబర్లు1225055,1225042,1225053,1225012,1225057 లలో బఫర్ కొరత వున్నమొత్తం బియ్యం ఇవ్వాలి సకాలంలో బఫర్ వున్న స్టాకు ను రేషన్ డీలర్లకు సరఫరా చేసి కార్డు దారులకు పూర్తి స్థాయి లో బియ్యం సరుకులు పంపిణీ జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు జెట్టి భరత్, బాబావలి తెలిపారు.



## తెదేపా అధ్యక్షుడు నీ కలసిన తేజస్విని

జన సముద్రం న్యూస్,26 జూలై,

విజయవాడ.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌ శ్రీ పల్లా శ్రీనివాసరావు యాదవ్ గారిని మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 27,జూలై,2024

# ప్రపంచానికి భారత్ తెగువ ఎలాంటిదో తెలిపిన రోజు!



జనసముద్రం జూలై 26 (డోర్నకల్ డివిజన్)
మా జోలికి వస్తే చూస్తూ ఊరుకోం.... అని భారత్ ప్రపంచానికి హెచ్చరిక పంపిన రోజు ఇది. సియాచిన్ కెసిఆర్ గ్లేషియర్ ఆక్రమణ కోసం చొరబడిన పాక్ సైన్యాన్ని ఆర్మీ తరిమికొట్టింది. 1999 మే 9 నుండి జూలై 26 మధ్య సాగిన కార్గిల్ యుద్ధంలో 527 మంది భారత జవాన్లు అమరులయ్యారు. యుద్ధభూమి వాతావరణం పాక్ కు అనుకూలంగా ఉన్న భారత్ తిరిగి అక్రమాలను గురైన ప్రాంతాలన్నీ దక్కించుకోవడం మన జవాన్ల పరాక్రమానికి నిదర్శనం. అందుకే జూలై 26 ను కార్గిల్ యుద్ధంలో పిలుస్తారు.అదేవిధంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన 527 మందికి జోహార్లు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్.

# తుంగభద్ర గంగాదేవికి ప్రత్యేక పూజలు

- ఎల్.ఎల్.సి ఆయకట్ట రైతులు హర్షం
- రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకంతరెడ్డి



జనసముద్రం ప్రతినిధి,జూలై 26, పెద్దకడుబూరు : మండల పరిధిలోని తుంగభద్ర రైట్ కెనాల్ కు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్ ఎల్ సి కాలువ ద్వారా సుగురు మేజర్ కి నీటిని విడుదల చేసిన రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవరమాకంతరెడ్డి. ఎల్ఐసి పరిధిలోని ఆయకట్ట భూములకు సాగునీరు సక్రమంగా అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మల్లికార్జున, మీసేవ అంజినయ్య, తలారి అంజి, బొగ్గులనరసన్న, డీలర్లు ఆదాం, ఇమ్మానేలు, తలారి రామాంజనేయులు, ఆశప్ప,బాబు, లస్కర్ల తదితరులు పాల్గొన్నారు.

# దొనకొండ మేజర్ పంచాయతీ సర్పంచి కొంగులేటి గ్రేస్ రత్నకుమారి ఎస్ డేవిడ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పోస్ట్ ఆఫీస్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో కాలువ పూడికలు తీయడం జరిగింది



జనసముద్రం న్యూస్,జూలై 26, (దొనకొండ ప్రతినిధి) మేజర్ పంచాయతీ దొనకొండలో ప్రజల అభ్యర్థుల మేరకు ఎన్నో సంవత్సరాలుగా మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న తరుణంలో పలువురు ప్రజలు అంతరాయం కలగడంతో ప్రజల ఇబ్బందిని గమనించి సర్పంచి కొంగులేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ మరియు పంచాయతీ సెక్రెటరీ ఎస్ డేవిడ్ స్పందించి కాలువ పూడిక తీయించి నీరు నిల్వ ఉండకుండా క్లియర్ చేయడమైనది ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ మా విన్నపాలను అంగీకరించి తక్షణమే మురుగునీరు నిలువ లేకుండా చేసిన పంచాయతీ అధికారులకు సర్పంచికి ధన్యవాదాలు తెలిపారు
ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్. షేక్ ఫయాజ్. సిహెచ్ మణికంఠ. నాగరాజు . చెన్నయ్య. రాయన కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కస్తూరిబాలో శిక్షా సప్తాహ్ సందర్బంగా వివిధ కార్యక్రమాలు.




జనసముద్రం న్యూస్ జులై 26 పుల్లల చెరువు.
స్థానికపుల్లలచెరువులోనికస్తూర్బా గాంధీ విద్యాలయంలో జాతీయ విద్యా విధానం నాలుగో వార్షికోత్సవం సందర్భంగా బాలికలకు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 22 నుండి 28 వరకు వివిధ కార్యక్రమాలలో జరుగుతాయనీ ఆమె తెలిపారు. ఈ సంభర్భం గా ఆమె మాట్లాడుతూ మొదటిరోజు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించడం, రెండవ రోజు ఎఫ్ఎల్ఎన్ డే, మూడవ రోజు ఆటల దినోత్సవం, నాలుగవరోజుకల్చరల్యాక్టివిటీస్,5వరోజు నైపుణ్యాభివృద్ధి అంశాలపై వివిధ పోటీలను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.

# ఇసుక లారీ బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై26.
ద్వారకా తిరుమల ద్వారకాతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కొండ ప్రాంతం లోయాదవ కళ్యాణమండపం మలుపు వద్ద ఇసుకల లారీ బోల్తా పడిన సంఘటన జరిగినది.
మలుపు వద్ద అదుపుతప్పి లారీ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని తిరగబడిపోవడం జరిగినది. లారీలో ఉన్న డ్రైవర్ క్లీనర్ ఇటువంటి ప్రమాదము జరగకుండా సురక్షితంగా బయటపడ్డారు.అక్కడఉన్నకాలనీవాసులు హుటాహుటిన విద్యుత్ అధికారులకు వారికి ఫోన్ చేసి విద్యుత్ సరఫరానిలిపివేయించారు దీనితో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇసుక లారీ పోతవరం కాలం నుండి ద్వారకాతిరుమలకు ఇసుకలోడుతో వస్తుందని స్థానికు తెలిపారు

# భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం.



జనసముద్రం రిపోర్టర్
చిన్నకోదూరు మండలం. జులై 26 :
భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో భాగంగా చిన్నకోదూర్ మండల కేంద్రంలో ఈ రోజు మండల అధ్యక్షులు సూరగోని శేఖర్ గౌడ్ గారి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ చొప్పదండి విద్యాసాగర్ గారు విచ్చేసి కార్యకర్తలకూ దిశనిర్దేశం చేశారు. సూరగోని శేఖర్ గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచ్ లను, ఎం పి టి సి లను, జడ్పీటీసీ లను కైవసం చేసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మాతంగి నాగరాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు అక్కి సంతోష్,మహేష్, మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,సంపత్, మండల కార్యదర్శి మడూరీ రవీందర్, గొల్లపల్లి రాకేష్ రెడ్డీ , మండల అధికార ప్రతినిధి సాయి, ఒ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీను, సీనియర్ నాయకులు పిట్ల పర్శరాములు, మడిపెల్లి బాపన్న, బాలనర్స్ యాదవ్, శివరాత్రి కనకయ్య, సింగిరెడ్డి రాజిరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, బూత్ అధ్యక్షులు రాహుల్ రెడ్డీ, కొలుపుల రాజు, బాలకృష్ణ, రాజు, హరీష్, బీజేపీ నాయకులు భాను, హరీష్ తదితర బీజేపీ, బీజేవైఎం శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారి సహకారంతో చేనేత జౌళి శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర టైలర్స్ నాయకులు





జనసముద్రం న్యూస్
కొయ్యలగూడెం మండల , జూలై 26,
ఏపీ టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి చెప్పుల మధుబాబు గారి ఆధ్వర్యంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారి సహకారంతో గురువారం సాయంత్రం తాడేపల్లి లోని చేనేత జౌళి శాఖ మంత్రి సవిత గారిని కలిసి రాష్ట్ర టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర టైలర్స్ నాయకులు మెమోరాండం సమర్పించినట్లు మీడియా కు తెలిపారు.
ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి టైలర్స్ ఫెడరేషన్ అమలు చేయించాలని గ్రామీణ టైలర్ కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా యూనిఫాం క్లాత్ గుత్తేదారులకు ఇవ్వకుండా నేరుగా విద్యార్థులకు ఉద్యోగులకే ఇచ్చేలా ఆదేశాలు ఇప్పించాలని, 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని,కులంతో సంబంధం లేకుండా టైలర్ కార్మికులకు యాభై ఏళ్లకే పించను ఇవ్వాలని తమ డిమాండ్లను మెమోరాండం రూపంలో మంత్రి సవిత గారికి ఇచ్చినట్లు తెలిపారు.. సానుకూలంగా స్పందించిన మంత్రి సవిత గారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి మీ సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు మధుబాబు తెలిపారు..
ఈ కార్యక్రమంలో తణుకు శ్రీధర్, ఏలూరు నాగేశ్వరరావు, విజయవాడ కోట్ మేకర్ దుర్గారావు మరియు కృష్ణ లంక దుర్గారావు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి మంత్రి లోకేష్ ఆర్థిక సాయం వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్ ఫీజు అందజేత



జనసముద్రంన్యూస్, జులై 26, అమరావతి.
లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు... క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువనేత నారా లోకేష్ ను కోట్లాదిమంది ప్రజలకు ఆత్మబంధువుగా మార్చింది. అధికార పరిధిలో ఉన్నా, లేకపోయినా తమవంతు సాయంఅందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్. ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్న వారికి అవకాశమున్న మేర చేయూతనిస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన గండికోట కార్తీక ఉజ్బెకిస్థాన్ లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజీషియన్) 4వ సంవత్సరం చదువుతోంది. గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అందలేదు. మధ్యతరగతి కుటుంబానికి చెందినతమబిడ్డచదువుకుసాయం అందించాల్సిందిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ఆగస్టు 14వతేదీ కల్లా కార్తీక 4వసంవత్సరం ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాల్సిఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్తగైడ్ లైన్స్ తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఆ విద్యార్థినికి నేరుగా సాయం అందించే అవకాశం లేదు. దీంతో మంత్రి లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ. 1.43లక్షలనుసొంతనిధులనుంచిసమకూర్చాల్సి ఒదిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని, విదేశీవిద్య పథకానికి నూతన గైడ్ లైన్స్ రూపొందించాక ప్రభుత్వం ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి.నిబంధనలుఅంగీకరించక పోయినామనసుంటేమార్గంలేకపోదని నిరూపించారు మంత్రి నారా లోకేష్.

# రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
రానున్న స్థానిక గ్రామపంచాయతీ జెడ్పిటిసి ఎంపీటీసి ఎన్నికల్లో బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి మండలంలో బిజెపి సత్తా చాటాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆర్న కొండ గ్రామంలోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్లో శుక్రవారం చొప్పదండి మండలం బిజెపి అధ్యక్షులు మా వురం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన బిజెపిమండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ మరింత బలోపేతం చేసి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కొరకై, కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా పని చేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంటల రమణారెడ్డి మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్ పటేల్ గొల్ల సునంద గట్టయ్య మాజీ సర్పంచ్ లు గుంట రవి ఏలేటి లావణ్య తిరుపతి రెడ్డి తొట్ల తిరుపతి బీజేవైఎం మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ప్రధాన కార్యదర్శి గంగిడి వెంకటరమణ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీ పద రవి గోపు మల్లారెడ్డి తిరుపతి గౌడ్ నరసింహారెడ్డి రాము రవి పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఉపవాస దీక్ష



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.26, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములలో నిరుపేదలకు ఇండ్ల పట్టాలివ్వాలని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ తహశీల్దార్ కార్యాలయంలో ఉపవాస దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లలో నిర్మించి ఇవ్వాలన్నారు.

# మృతి దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి పరామర్శించిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.



ఎల్కతుర్తి జులై 26 జనసముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండలంలో మరణించినటువంటి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్ వారి అమ్మ ఐలమ్మ అలాగే వల్బాపూర్ గ్రామంలో మేకల బిక్షపతి వారి నాన్న మేకల భాస్కర్ మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలను పరామర్శించి మరణించినటువంటి వారికి ఆత్మ శాంతి చేకూరాలనిఆభగవంతున్నికోరుకుంటు న్నానని వారి కుటుంబాలకు పొన్నం యువసేన ఎల్లవేళలా ఆదుకుంటామని పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ బిసి సెల్ అధ్యక్షులు గొడిశాల నరేష్ గౌడ్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్ అర్జున్ వల్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి కొమురయ్య గ్రామ యూత్ నాయకులు అధ్యక్షులు మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
పోలీసులు, మృతురాలు తండ్రి తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ నగర్ చొప్పదండి గ్రామానికి చెందిన ముదిగంటి కొమురయ్య కూతురు అయిన రాచకొండ మమతను తేదీ: 28-04-2019 రోజున రాచకొండ లక్ష్మణ్ చింతకుంట గ్రామంకు ఇచ్చి వివాహం చేసినారు. వివాహ సమయంలో ఏడు తులాల బంగారం నగదు 3లక్షలు, రెండులక్షల విలువగల ఇతర లాంఛనాలుఇచ్చి పెళ్లి చేసినారు.
గత సంవత్సరకాలంగా భార్యాభర్తల మధ్య సంతానం కలగడం లేదని గొడవలు మొదలయినాయి. అప్పటినుండి లక్ష్మణ్ మమతను శారీరకంగా మానసికంగా హింసిస్తున్నాడు. మమత తల్లిదండ్రులు మమతను లక్ష్మన్ను వివిధ హాస్పిటల్లో పిల్లల గురించి చూపించిన కూడా లక్ష్మణ్ సరిగా మందులు వాడకుండా ఏ పని చేయకుండా తిరుగుతూ మమతను మానసికంగా శారీరకంగా హింసించేవాడు. అతను పెట్టే బాధలు భరించలేక మమత తల్లిదండ్రులకు చెప్పుకొనగా తేదీ 08-07-2024 రోజున తన పుట్టింటికి తీసుకువచ్చినారు. అప్పటినుండి ఇంట్లో బాధపడుతూ ఒంటరిగా ఎవరితో మాట్లాడకుండా ఉండేది. పంచాయతీ పెట్టి నచ్చచెప్పి కాపురానికి పంపిద్దాం అన్న కూడా మమత దేనికి సమాధానం ఇచ్చేది కాదు. 25.07.2024 రోజున సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో మృతురాలి తల్లి అయినా పద్మ పని నుండి ఇంటికి వెళ్లేసరికి బెడ్ రూమ్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ ఉండగా వెంటనే పద్మ, ఆమె అత్త మల్లమ్మ కలిసి మమతను క్రిందికి దించగా అప్పటికే మరణించింది. మమతని తన భర్త లక్ష్మణ్ పిల్లలు కావడంలేదని మానసికంగా శారీరకంగా హింసించడం వల్లనే చనిపోయిందని ఫిర్యాదు చేయగా చొప్పదండి ఎస్ఐ అనూష కేసు నమోదు చేసినారు అని ప్రకటనలు తెలిపినారు.

# జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను ఇవ్వాలి

- బీసీలకు రాజకీయ రిజర్వేషన్లను కేటాయించాలి.
- బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్
- ఘనంగా 122వ రిజర్వేషన్స్ డే



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 26

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారము రిజర్వేషన్లు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా యూనిట్ ఆద్వర్యం లో జిల్లా అద్యక్షులు ఇస్సంపెల్లి ఉపేందర్ అధ్యక్షతన డా అంబెడ్కర్ విగ్రహం ముందు 122 వ రిజర్వేషన్స్ డే ను పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికిఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ..కొల్హాపూర్ సంస్థానానికి రాజైన చత్రపతి సాహు మహారాజ్ తన సంస్థానంలో బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను 1902 జులై 26 న కేటాయించడం జరిగిందన్నారు.

అంతకుముందు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలోని ప్రజలకు విద్యను అందించడం జరిగిందన్నారు. అనంతరం చత్రపతి సాహు మహారాజ్ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల తో పాటు కళాశాల విద్యను ఆయన సంస్థానంలో పేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. విద్యతోపాటు రిజర్వేషన్లను కూడా కల్పించడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే,చత్రపతి సాహు మహారాజ్ గార్ల స్ఫూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాలకు 1932లో రెండు ఓట్ల విధానాన్ని (కమ్యూనల్ అవార్డు), షెడ్యూల్ క్యాస్ట్ లకు ప్రత్యేక నియోజకవర్గం ప్రత్యేక సెటిల్మెంట్ విధానం లాంటి హక్కులను సాధించి పెట్టడం జరిగిందన్నారు. రెండు ఓట్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ పూనే ఎర్రవాడ జైల్లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఫలితంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీల మధ్య పూనా ఒప్పందం జరగడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు సాధించిన రెండు ఓట్ల విధానం, షెడ్యూల్ క్యాస్ట్ లకు ప్రత్యేక నియోజకవర్గాలు, ప్రత్యేక సెటిల్మెంట్ విధానం లాంటి హక్కులు కోల్పోవడం జరిగిందన్నారు. తదనంతరం రాజ్యాంగంలో రిజర్వేషన్ల గురించి ప్రస్తావించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా జనాభా దామాషా ప్రకారము ప్రజలకు రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశంలో ఎక్కువ జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లను కూడా కల్పించాలన్నారు. నేను బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అని చెప్పుకుంటున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి అనంతరం రాజకీయ రిజర్వేషన్లను బీసీలకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి విజయ్ కాంత్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను , ఆర్గనైజింగ్ కార్యదర్శి,జిల్లా కార్యదర్శిలు పాల్వాయి బుచ్చి రాములు, గుగులోత్ నరేష్ నాయక్, కోశాధికారి తప్పేట్ల చాణక్య, మడత శ్రీనివాస్, బంధేల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బావిలో పడ్డ అడవి నక్కను కాపాడిన అటవీ అధికారులు





జన్నారం మండల విలేకరి జనసముద్రం న్యూస్ జులై26
జన్నారం మండలంలోని బంగారు తండా గ్రామ శివారు వాగు సమీపంలో నీ బావిలో పడ్డ అడవి నక్కను కాపాడాలని ఆ గ్రామస్తులు అడవి అధికారులను కోరారు . సమీప అడవి నుండి ఒక అడవి నక్క వాగు సమీపంలోని రైతు పొలంలో ఉన్న బావిలో పడిపోయింది అన్నారు .అడవి నక్కబావిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జన్నారం అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వచ్చి అడవి నక్కను కాపాడాలని బంగారుతండ ప్రజలు కోరారు.వెంటనే స్పందించిన అటవీ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి స్థానికుల సాయంతో బావిలో పడ్డ అడవి నక్కను సురక్షితంగా కాపాడారు.

# అస్తవ్యస్తంగా పట్టణ రోడ్డు విస్తరణ పనులు – పట్టించుకోని మున్సిపల్ చైర్మన్

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్
- బురదలో వరినాట్లు వేస్తూ బిజెపి నాయకుల నిరసన
- మున్సిపాలిటీని ముట్టడి చేస్తామంటూ హెచ్చరిక



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలో బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం అనంతరం పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన 'రోడ్డు విస్తరణ పనులు' అసంపూర్తిగా రోడ్డు ఇరువైపులా కూడా బురదమయం అవ్వడంతో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 'వరీ నాటు వేసి' నిరసన తెలపడం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ బీజేపి పార్టీ పక్షాన మహధర్నా నిర్వహిస్తే కమిషనర్ కాంట్రాక్టర్ తో తుతూ.. మంత్రంగా మొరం పోసి వదిలేశారే తప్ప సమస్యకు పరిష్కారం చూపలేదని ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు గుర్తించి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పుర్తి చేయాలనీ లేని యెడల రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.
ఈకార్యక్రమంలోజిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ, పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్ గుండేటి శివశంకర్ మంద శ్రీరామ్ జీట్టా కుమార్ మోర్చ అద్యక్షులు అనుకరి సాయి కృష్ణ, వడ్లురీ సుధకర్ చల్ల అనుష్ సిరిపురం గంగారాం అనుమాండ్ల రాజశేఖర్ ఎలిగేటి వికాస్ కొటేష్ రాజు కళ్యాణ్ పవన్ గంగు సంపత్,మహేశ్, బోడిగే శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది



జన్నారం మండల విలేకరి జనసముద్రం న్యూస్ జులై 26
నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని జన్నారం మండలంలోని దేవునిగూడెం క్లస్టర్ ఏఈఓ అక్రమ్ పంచాయతీ కార్యదర్శి సరిత అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం దేవునిగూడెంలో ఉన్న రైతు వేదిక ఆవరణలో రైతులతో కలిసి వారు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పచ్చదనాన్ని కాపాడే శక్తి మొక్కలకే ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ సమస్యలను పరిష్కరించాలి




- మోడల్ స్కూల్ లో కిచన్ శడ్డు నిర్మించాలి
- ఆరో వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రంన్యూస్ జూలై 26
ఏఐఎస్ఎఫ్ మహబుబాబాద్ జిల్లా సమితి ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ ని సందర్శించడం జరిగింది. విద్యార్ధులతో మాట్లాడి సమస్యలు తెలుసు కోవడం జరిగింది. పైన పేర్కొన్న మోడల్ స్కూల్ సమస్యలు పర్కరించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్, పట్టణ కార్యదర్శి చేలువురి వికాస్, కిరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ నుంచి కంచిరావుపల్లికి అంబేద్కర్ విగ్రహం



జనసముద్రం న్యూస్ జులై 27
పెబ్బేరు టౌన్ కంచిరావుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ కోసం హైద్రాబాద్ నుంచి పెబ్బేరు మండలం కాంచిరావుపల్లి గ్రామానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది అడ్డుగుల రాజావారి కుర్చీలో కూర్చున్న విగ్రహాన్ని తీసుకువచ్చారు. వచ్చే నెల ఆగస్టులో 15-08-2024 రోజున డా.బి.ఆర్.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుంది, ఈ ప్రారంభవస్థావానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డిలతో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది, కంచిరవుపల్లి గ్రామానికి అంబేద్కర్ విగ్రహం రావడానికి కృషి చేసిన ప్రేమ్, రామ్, శ్రీను, నాగరాజు, కృష్ణ, విష్ణు, నరసింహ, శేఖర్, ప్రకాశ్ మహేష్ తదితరులకు కంచీరావుపల్లి అంబేద్కర్ యువజన సంఘం వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ అన్నారు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
జనసముద్రం న్యూస్ జూలై 26
పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రతరక్షణ,సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు అంశాలపైశ్రీచైతన్యపాఠశాల నందు విద్యార్థినివిద్యార్థులకు మహబూబాబాద్ టౌన్ఎస్.ఐ అరుణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వ హించారు . ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ
మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కోసమే షీ టీం ఉన్నాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్నెస్తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత రక్షణ,100 డైల్ , సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల పై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ అరుణ, పోలీస్ సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# కుక్కల దాడినుండి ప్రజల ప్రాణాలను కాపాడండి సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ డిమాండ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 26
సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో కుక్కలు కోతులుదోమలను నివారించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆద్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
ఈ సందర్బంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిపిరి యకయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కలు కోతుల వల్ల ప్రజలకు ప్రాణహాని తీవ్రంగా ఉందని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో కుక్కల బారిన పడి పిల్లలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.
కోతుల ఇండ్లలో వచ్చి వస్తువులను పడుచేస్తూ ప్రజాలపైన దాడి చేస్తున్నాయని దాడిలో అనేక మంది గాయపడ్డారని అన్నారు.
అలాగే పట్టణంలో దోమల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు కుక్కలు కోతులు దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిచో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి. రావుల రాజు.హేమ నాయక్.పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నగన్న.బానోతు వెంకన్న. తోట శ్రీనివాస్. ఎర్ర శ్రీనివాస్ బూర్గుల లక్ష్మణ్. గడిపల్లి శ్యామ్.పార్టీనాయకులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
వర్షాకాలంలో తమ ఇళ్లల్లో ఇంటి ఆవరణంలో పరిశుభ్రత పాటించాలని భువనగిరి ఎంపీడీవో ఆదేశాల మేరకు పలు గ్రామాల కార్యదర్శులు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.భువనగిరి మండలం నందనంలో గ్రామపంచాయతీ కార్యదర్శి షాబాన్ ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఇంటి ఆవరణలో ఎక్కువ రోజులు నీళ్లు నిలువ ఉండకుండా చూడాలని,దోమల నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో రమాదేవి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలుచేయాలి- మహంకాళి రామారావు



- ఆరు గ్యారంటీలు అర్హులకు అందాలి
- విద్యుత్ అధికారులు పేదలపై చూపుతున్న వివక్షకు అడ్డుకట్ట వేయాలి
- ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు తక్షణమే చర్యలు తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
బూర్గం పహడ్ జన సముద్రం న్యూస్ జూన్ 26
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంలో భాగం గృహజ్యోతి ఒకటి. 200 యూనిట్లు లోపుఉన్న అర్హత కల్గినప్రతి తెల్లరేషన్ కార్డుదారులందరికి ఉచితం అని ప్రభుత్వం తెలిపింది. కొన్ని అవకతవకలు, వల్ల కరెంట్ బిల్లు వచ్చినా, అవి కట్టవద్దని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో తెలియజేసారు. అయినా విద్యుత్ అధికారులు మీది ఆన్లైన్ అవ్వలేదు కాబట్టి తప్పకుండా బిల్లు కట్టాలని లేనియెడల విద్యుత్ కలక్షన్ తొలిగించడం జరిగిద్దని ప్రజలను భయభ్రాంతులకుగురి చేస్తున్నారు.
అసలే ఏజెన్సీ ప్రాంతం ,ప్రస్తుతం వర్షాకాలం లో గోదావరి ముంపు ప్రాంతం కావడం వలన ఒకపక్క విషసర్పాలు,మరి వైపు సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి. కనుక ఏజన్సీ ప్రాంతంలో ఉన్న MLA లు ప్రత్యేక చొరవ తీసుకోని ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని తక్షణమే విద్యుత్ అధికారులతో చర్చించి ఏజెన్సీ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు బీసీ సంఘం తరుపున విజ్ఞప్తి చేశారు.

# గాదెరుక్మా రెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనం గా కార్గిల్ అమర వీరులకు జోహార్లు అర్పించారు




మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 26
కార్గిల్ విజయ్ దివాస్ సందర్భగా గాదె రుక్మా రెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్దులచే కార్గిల్ లో విరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన వీర జవాన్ లకు ఘనం గా నివాళ్ళు అర్పించారు ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనాగోపీకృష్ణ. రజితమాధవ్ మరియు కామ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ పాకిస్తాన్ కుట్రలను తిప్పికొట్టి భారత్ సైనికులు వీరోచితంగా పోరాడి భారతదేశ పోరాడట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు అని ప్రతి పౌరుడు కార్గిల్ విజయన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు ప్రతి పౌరుడు దేశ భక్తినీ పెంపొందించుకోవాలని కార్గిల్ విజయ్ దివస్ ను పాఠ్య పుస్తకాలు పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్దులు ఉపాధ్యాయులు హరి ప్రసాద్ వీరన్న రాధిక వసీమ ఉపేందర్ పాల్గొన్నారు

# రేషన్ షాపులను సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
జులై.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలు,రేషన్ దుకాణాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన సదుపాయాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు.
ఈ సందర్భంగా రేషన్ షాపులలో అందిస్తున్న సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ డైరెక్టర్లు,ఎమ్మార్వో శ్రీధర్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీహార్ తరహాలో 46% అమలు చేయాలి...

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



జనసముద్రం న్యూస్ దేవరకొండ ప్రతినిధి జులై :26 దేవరకొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మహనీయుల ఆశయ సాధన కు కృషి చేస్తూ మహనీయులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సర్దార్ సర్వాయి పాపన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతోమంది మహనీయులను స్మరించుకుంటూ ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...ఎలక్షన్ మేనిఫెస్టోలో రాజకీయ పార్టీలు అధికారంలో రావడానికి బీసీ డిక్లరేషన్ స్వయంగా పార్టీ అధిష్టాన నాయకులు ప్రకటించగా బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీ జనాభా ప్రాతిపదికన బీహార్ తరహాలో 46% స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాలలో చట్ట రూపంలో అమలుచేసి బీసీలకు న్యాయంచేసిఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, మునిని సత్యం,గౌరోజు బ్రహ్మాచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ,సయ్యద్ అజ్మతుల్ల, కూరెళ్ళ రామకృష్ణ చారి, ఏరువ కృష్ణ, మునిని వీరయ్య, ఎంకలి యాదయ్యగౌడ్, కొండోజులక్ష్మీనారాయణచారి, తిరందాసు వెంకటేశ్వర్లు, కొప్పెర శీను తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం బుచ్చయ్య మృతి బాధాకరం

### నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జనసముద్రం న్యూస్ దేవరకొండ,జులై26: దేవరకొండ పట్టణానికి చెందిన గుర్రం బుచ్చయ్య మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణములో గుర్రం బుచ్చయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకుమాజీఎమ్మెల్యేరవీంద్రకుమార్పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బుచ్చయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుచ్చయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి వి ఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బొడ్డుపల్లి కృష్ణ,పగిడిమర్రి నాగరాజు,తదితరులు ఉన్నారు.

## ఛలో ఢిల్లీ లంబాడ సామాజిక వర్గానికి మంత్రి పదవి రాష్ట్ర క్యాబినెట్లో చోటు కల్పించాలనిలంబాడా సంఘాల జే ఏ సి



జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై. :27 లంబాడా సంఘాల జే ఏ సి జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ లో ఏ ఐ సి సి కార్యాలయం నందు వినతి పత్రం ఇచ్చి మా మంత్రి పదవి సమస్యక ను పరిష్కారం చేయాలనీ బయలుదేరిన లంబాడా బిడ్డలు తెలంగాణ లో సుమారు 40 నుంచి 50 లక్షల జనాభా ఉన్నరు దాదాపుగా 46 అసెంబ్లీ స్థానాలు 6 పార్లమెంట్ స్థానాలు కేవలం లంబాడ సామాజిక వర్గం ఆధారపడి ఉంటారు అదేవిధంగా నిన్న జరిగిన అసెంబ్లీలో కూడా మా లంబాడి సామాజిక వర్గం మీదనే ఆధారపడి నిన్న అధికారంలో వచ్చినారు ఈ విషయాన్ని గుర్తించాలి మరియూ గతంలో 1978 నుంచి మా సామజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తున్నారు కానీ ఇప్పుడు ఎలాంటి పదవులు ఇవ్వక పోవడం దురదృష్టకారం ఇవ్వని పక్షంలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసి ఎసిసి కార్యాలయాన్ని ముట్టడిస్తాం అనేసి హెచ్చరించిన లంబాడా సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ హెచ్చరించారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్



యాదాద్రిభువనగిరిజిల్లా,,భువనగిరినియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్,జూలై. 26:

బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామానికి చెందిన రొంపి బాలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రొంపి పోశయ్య, నరసింహ, సంజీవ, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం:డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు



తుంగతుర్తి ప్రతినిధి జులై 26 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో మండలంలో సొసైటీ కింద 507 మంది రైతులకు గాను రూ.2,48,98,197 కోట్లు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ..... కొత్తగా రుణం తీసుకోవాల్సిన రైతులకు ఎకరానికి రూ.45 వేల చొప్పున రూ.1.50 లక్షల వరకు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో..... సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీదు, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, ఈదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ, చాంప్ల నాయక్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## సమయపాలనకు నై..నిత్యావసర సరుకులకు సై..

### డీఈవో కరీంనగర్ సి.హెచ్.వి.ఎస్.జనార్ధన్ రావు వింత వైఖరితో భ్రష్టుపడుతున్న విద్యాశాఖ.



Sri Ch.V.S. Janandhan Rao
District Educational Officer



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 26 జూలై

తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తున్న కరీంనగర్ డీఈవో జనార్ధన్ రావు వింత వైఖరి రోజురోజుకు వివాదంగా మారుతోందని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్రస్థాయి అధికారులు ఆదేశించడంతో కేవలం ఒక్క రోజు మాత్రమే డీఈవో కార్యాలయానికి సంబంధించిన కొందరు సిబ్బంది సమయానికి హాజరయ్యారు. తదనంతరం కరీంనగర్ డీఈవో జనార్ధన్ రావు అండ దండలతో కార్యాలయంలోని పనిచేసే సిబ్బందిలో కొందరు ఇష్టానుసారంగా విధులకు రావడం ఉపాధ్యాయ సబ్బండ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. పాఠశాలలో సెల్ ఫోన్ వినియోగంపై ఆంక్షలు విధించిన డీఈవో కరీంనగర్ జనార్ధన్ రావు ఇంట గెలిచి రచ్చ గెలవాలనే సామెతకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రశ్నించే గొంతుక ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్యను తీవ్ర అణచివేతకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందడం విశేషంగా మారింది.

ఇటీవలనే డీఈఓ కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బందిలో 9 మందికి నామమాత్రంగా న్యూటీసులు జారీ చేసి భారీ ఎత్తున ముడుపులు దండుకున్నారు. నోటీసులు అందుకున్న 9 మంది సిబ్బందిపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడంతో పాటు గా అంతా రహస్యంగా ఉంచడం జరిగింది.

ఈ అంశం ఒక సాంప్రదాయంగా మారింది. ఎంతోఆదర్శంగాఉండాల్సిన డీఈవో కార్యాలయంలో సమయపాలన అనేది పూర్తిగా లోపించింది.

"లంచ్" పేరుతో వెళ్లి సాయంత్రం మూడున్నరకు, నాలుగు గంటలకు కార్యాలయానికి వచ్చిన సందర్భాలు కోకోలుగా ఉన్నాయి.

సిబ్బందిలో కొందరిని తన వ్యక్తిగత పనులకు, నిత్యావసర సరుకులకు, వస్తువులకు (టమోటాలు, కొబ్బరికాయలు,అగరు బత్తుల ప్యాకెట్లు, ఉల్లిగడ్డలు) వినియోగించుకున్నారు. విద్యాశాఖను గాఢిన పెట్టాల్సిన అధికారి తన స్వలాభం కొరకు సిబ్బందిలో కొంతమందిని మరియు ఓ మండలానికి చెందిన ఇన్ చార్జ్ చార్జీ విద్యాశాఖ అధికారి వినియోగించుకుంటున్నట్లుగుసగుసలువినిపిస్తున్నాయి. నిత్యావసర సరుకులు అయిన టమోటాలు, ఉల్లిగడ్డలు, కొబ్బరికాయలు, అగరు బత్తుల ప్యాకెట్లు తన ఇంటికి తెప్పించుకున్నట్లు విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది. ఇందుకు ఏడు మండలాలకు ఇన్ చార్జీ గా బాధ్యతలు నిర్వహించే అధికారి ప్రతిరోజు నిత్యం ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. గతంలో కొన్ని పాఠశాలల్లో మతాలను ప్రోత్సహిస్తూ ఉదయం నాలుగు గంటలకు డీఈవో మెసేజ్ లు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ విషయమై కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించారు. డీఈవో జనార్ధన్ రావు పై చార్జెస్ కూడా ఉన్న విషయం ఉపాధ్యాయ సంఘాలకు తెలిసిందే. గాడి తప్పుతున్న విద్యాశాఖను, పాఠశాల వ్యవస్థను సరిదిద్దాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి సి. హెచ్. వి. ఎస్. జనార్ధన్ రావు ఒక వింత వైఖరితో.. ఒక సైకో..లాగా ఉపాధ్యాయులపై వింత ప్రవర్తన (బిహేవియర్) చేయడం విడ్డూరంగా ఉంది. కార్యాలయ సిబ్బందిని చక్కదిద్దలేని అధికారి డీఈవో జనార్ధన్ రావు విద్యాశాఖకే ఒక కళంకితంగా, మచ్చగా వ్యవహరిస్తున్నారు. డీఈవో వ్యవహరశీలి పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య ఆరోపణలు చేశారు. హైదరాబాద్ కేంద్రంగా డీఈవో పై మోపబడిన, ఉన్న చార్జెస్ పై ఒక హోటల్ లో రహస్యంగా విచారణ జరిపినట్లు దీనిలో ఉన్న అంతా ఇంతా కాదు. డీఈవో ఉన్న చార్జెస్ క్లియర్ చేసుకునేందుకు పెద్ద ఎత్తున భారీ ముడుపులు చేతులు మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విద్యాశాఖ అధికారి (డీఈవో) జనార్ధన్ రావు మూలంగాఉపాధ్యాయులకు తలనొప్పిగా మారిందని వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట నరసింహారెడ్డి, ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్.జె.డి) కె. సత్యనారాయణ రెడ్డి తక్షణమే స్పందించి డీఈఓ కరీంనగర్ జనార్ధన్ రావు పై తగువిధంగా శాఖపరమైన చర్యలు గైకొనాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య "డిమాండ్" చేశారు.

## ఉపాధ్యాయులు సొంత వ్యాపకాలు మానుకొని విధులు సక్రమంగా నిర్వహించేలా చూడండి

### మండల సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ పై పలువురు ప్రజాప్రతినిధుల ఆగ్రహం



కామేపల్లి జనసముద్రం జులై 26: మండలం లో పనిచేసే టీచర్లు సొంత వ్యాపకాలు, యూనియన్ పనులు మానుకొని ఆయా పాఠశాలలో విధులు సక్రమంగా నిర్వహించే విధంగా చూడటంతో ఎంఈఓ పూర్తిగా వైఫల్యం చెందారని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ వెంకటేశ్వరరావు తమ శాఖ ప్రగతి నివేదిక చదువుతుండగా మద్దులపల్లి ఎంపీటీసీ సభ్యులు గబ్రూ నాయక్ మధ్యలో అడ్డుకొనిమండలంలోపనిచేసేపలువురుఉపాధ్యాయులు విధులకు ఎగనామం పెట్టి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పాఠశాల ప్రారంభ సమయానికి రాకుండా డుమ్మా కొడుతూ తమ సొంత వ్యాపకాల్లో బిజీ బిజీ అవుతున్నారని గట్టిగా ఎవరైనా ప్రశ్నిస్తే తమకు యూనియన్ పనులు ఉండటంవల్ల విధులకు రాలేకపోయామని చెప్తున్నారని ఆరోపించారు. దీనిపై ఎంఈఓ సమాధానం ఇస్తుంటే సంతృప్తి చెందని పలువురు ఎంపిటిసి సభ్యులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈసందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో పేద పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని కొందరు టీచర్లు వ్యవహరించే ఇలాంటి తీరు వల్ల వారికి విద్య అందకుండా పోతుందని అన్నారు. విధులకు హాజరు కానీ ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ సమాధానం ఇవ్వడంతో ఎంపీటీసీ సభ్యులు సంతృప్తి చెందారు. మిగతా శాఖల పనితీరు కూడా మార్చుకోవాలని ప్రజలకు అందుబాటులోఉండాలనిపలువురు ప్రజాప్రతినిధులు ఆయాశాఖలఅధికారులకుసూచించారు. కొసమెరుపు ఏమిటంటే గతంలో ఎన్నడులేని విధంగా కామేపల్లి, కొండాయిగూడెం సహకార సంఘాల అధ్యక్షులను వేదికపైకి ఎంపీడీవో ఆహ్వానించడంతో వారు వేదికపైకూర్చోవడంతో పలువురు ప్రజాప్రతినిధులు ఆశ్చర్యపోయారు.

## సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి

### పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్

ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది.ముందుగా టిఎస్ఎస్పి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.మావోయిస్టుల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఎస్పి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నా

## గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు..

### బాధితుడిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి వినతి..



చిగురుమామిడి,జనసముద్రం న్యూస్ జులై 26: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ గౌడ సంఘ సభ్యుడు పైడిపల్లి అనిల్ గౌడ్ ఇటీవల గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైకి ఎక్కి ప్రమాదవశత్తు కింద పడి గాయాలుఅయినవిషయంతెలుసుకున్నచిగురుమామిడి మండల గౌడ సంఘం నాయకులు శుక్రవారం బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. చాతి పైన,కుడి చెయ్యికి తీవ్ర గాయాలు అయినట్లు బాధిత కుటుంబ సభ్యులు గౌడ సంఘం నాయకులకు వివరించారు. ఈసందర్భంగాగౌడసంఘంనాయకులు మాట్లాడుతూ ఇలాంటి ప్రమాద సంఘటనలు రోజుకు ఎన్నో ఒకచోట జరుగుతూనే ఉన్నాయని,ఎక్సైజ్ మంత్రి సేఫ్టీమోకులుఅందించిగీతకార్మికులను ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ పైడిపల్లి అనిల్ గౌడ్ కు ప్రభుత్వం ఆర్థిక సంఘం అందజేయాలని గౌడ సంఘ నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశంగౌడ్,గౌడసంఘంజిల్లాఉపాధ్యక్షుడుబుర్రపరశరాములుగౌడ్,చిన్నముల్కనూర్ గౌడ సంఘం ప్రెసిడెంట్ పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఆకుల మొగిలి గౌడ్,బుర్ర సంపత్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్, పూదరి వేణుగోపాల్గౌడ్,బండారిఆంజనేయులుగౌడ్,చిలువేరు శీను,చిలువేరి వెంకటేశం, వేణుగోపాల్ గౌడ్, బుర్ర శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

- ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు శూన్యం.
- ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు,ఇంటిగ్రేటెడ్ గురుకులాల గురించి ఊసే లేదు.
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్



జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :26 కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ముందు తెలంగాణ రాష్ట్ర 2024-25 వార్షిక బడ్జెట్ పాత్రలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. అసెంబ్లీసమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా గత బడ్జెట్లో విద్యారంగానికి 21.389 కోట్ల రూపాయలు కేటాయించింది ఇది ప్రస్తుతం 21.2092 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏమాత్రం అభివృద్ధి కాదని ఎస్.ఎఫ్.ఐ భావిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది. కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు. దాని గురించి చర్చే లేదు. యూనివర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు.

యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్.ఎఫ్.ఐ ప్రశ్నిస్తుంది.

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉ స్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయు హెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటి లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్.ఎఫ్.ఐ భావిస్తోంది.

గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్.ఎఫ్.ఐ డిమాండ్ చేస్తోంది.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు జై చరణ్, ఇద్ధి రాములు, రాకేష్, శివయ్య, అరవింద్, మహేష్, మౌనిక, స్వాతి, మంజుల, చందాన తదితరులు పాల్గొన్నారు.

# మధనాపురం గ్రామ శివారులో రెచ్చిపోతున్న మట్టి మాఫియా యథేచ్ఛగా దంద

- ఇండియన్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి మట్టి తరలింపు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- కనుమరుగవుతున్న కొండలు, గుట్టలు



జూలై 26 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండలం పోలేపల్లి గ్రామం సర్వే నెంబర్ 90 శివారు మధనాపురం గ్రామంలో మట్టి మాఫియా దందా జోరుగా సాగుతున్నది. రెవెన్యూ, అధికారుల అండదండలతో మట్టి అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. పోలేపల్లి గ్రామానికి ఆనుకుని వున్నా గుట్టలను తవ్వి పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు స్థానికులెవరైనా అడ్డుకునేందుకు యత్నిస్తే మా పార్టీ అధికారంలో వుంది రెవెన్యూ, పోలీసు అధికారులు మేమే ఏది చెప్తే అది చేస్తారు అని బెదిరింపులకు దిగుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా.వింజమూరు గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. మట్టి తరలింపునకు అనుమతులు తీసుకోకపోయినప్పటికీ, తాము అధికార పార్టీ మాజీ ఎంపిపి తమ్ముడిని అని ధీమాతో రేయింబవళ్లు ఎక్స్కవేటర్తో , 20ట్రాక్టర్లలో తో మట్టిని తరలిస్తున్నారు. పోలేపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న గుట్టలు, కొండలను పూర్తిగా తవ్వేస్తున్నారు. ఇదేమి దందా అని ఎవరైనా స్థానికులు అడ్డుకుంటే వారి పట్ల దురుసుగా ప్రవరిస్తూ దాడులకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ దందా కోసం ప్రత్యేకంగా ఎక్స్కవేటర్లు, 20, ట్రాక్టర్లతో తవ్వి మరీ వ్యాపారం చేస్తున్నారు. కొండలు, గుట్టల నుంచి తవ్విన మట్టిని తమకు అనువైన ప్రదేశంలో డంప్ చేస్తున్నారు. .

మట్టిని అక్రమంగా తరలిస్తున్నారంటూ స్థానికులు రెవెన్యూ,అధికారులకుఫిర్యాదుచేసినాపట్టించుకోవడ ం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

కాగా తమ గురించి ఎవరికి చెప్పినా భయపడేది లేదని, ప్రభుత్వ అధికారులందరూ మావారే అని మట్టి మాఫియా నిర్వాహకులు చెప్పడం విస్మయం కలిగిస్తున్నది . అధికార పార్టీ చెందిన కొందరు వ్యక్తులు అదేపనిగా మట్టి దందా చేస్తూ రూ.లక్షలు సంపాదిస్తున్నారు. అధికారులు స్పందించి మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పోలేపల్లి, మదనపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు...

# బావిలో పడ్డ గొర్రె పిల్లను రక్షించబోయి గొర్రెలకాపరి మృతి...
## మృతదేహాన్ని బయటకు తీసిన గజ ఈతగాళ్లు..



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ జులై 26: బావిలో పడ్డ గొర్రె పిల్లను రక్షించేందుకు ప్రయత్నించిన గొర్రెల కాపరి అదే బావిలో పడి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రేకొండ గ్రామానికి చెందిన మొగిలి బొందయ్యయాదవ్ (75),సంగెం కనకయ్య అనే ఇద్దరు గొర్రెల కాపరులు తమ గొర్రెలను కాస్తూ జీవనం సాగిస్తున్నారు.అదే వృత్తిలో భాగంగా శుక్రవారం మూడున్నర గంటల సమయంలో బొడ్డు శంకర్ వ్యవసాయ పొలం వద్ద గొర్రెలను కాస్తుండగా ఓ గొర్రె పిల్ల బావిలో పడింది. బావిలోకి దిగి గొర్రెను రక్షించబోయిన బొందయ్య యాదవ్ అందులో పడిపోయినట్లు తోటి గొర్రెల కాపరి వివరించారు.16గజాల బావి నిండా నీళ్లు ఉండడంతో మృతదేహాన్ని బయటకి తీసేందుకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న చిగురు మామిడి పోలీసులు బావి వద్దకు వెళ్లి గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతిపక్ష నేతకు కనువిప్పు కలిగేలా బడ్జెట్
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్




జనసముద్రం చిన్నంబావి /జులై 26: ప్రజల నమ్మకాన్ని చూరగొనే విధంగా.. విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా తొలిసారి ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవే శపెట్టారని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ కు కనువిప్పు కలిగించే బడ్జెట్ అని ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. "ఈ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆర్థికంగా చిన్నాభిన్నం చేసింది. అయినా విపక్ష నేతగా తొలిసారి శాసనసభకు వచ్చిన కేసీఆర్.. ఏదో ఒకటి మాట్లాడాలని బడ్జెట్ను చీల్చి చెండాడుతాం అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ పై ఆయన విమర్శించడానికి కూడా ఏమీ లేదు. ప్రభుత్వ హామీలతోపాటు ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా ఈ బడ్జెట్ ఉంది". సామాజిక,ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే... రాజకీయ ప్రజాస్వామ్యం కాజాలదు. రాష్ట్ర బడ్జెట్2,91,159 లక్షల కోట్లు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నిరుపేదల జీవితంలో మార్పు తీసుకొస్తుంది అని పేర్కొన్నారు.

# నూతన తహసిల్దార్ కి సన్మానం



జనసముద్రం జూలై 26: డిండి: నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి నూతన తహసిల్దార్గాఅంబటిఆంజనేయులుబాధ్యతలుస్వీకరించారు.ఇతను జనగాం నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు శుక్రవారంనూతనతహసిల్దార్నుకార్యాలయంలోమర్యాదపూర్వకంగాకలిసి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు లక్పతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భీముడు, కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు రేఖ్యానాయక్, రమేష్,ఎస్సీ సెల్ మండలఅధ్యక్షుడుఅవుటమల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముందుకు సాగని పారిశుద్ధ్య పనులు




జన్నారం మండల విలేకరి

జనసముద్రం న్యూస్ జులై 26:

జన్నారం మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ముందుకు సాగడం లేదు. జన్నారం మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వర్షాలు పడుతుండడంతో ఆయా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలంటే నిధుల కొరత ఏర్పడింది. ఇప్పటికే గ్రామాలలోసర్పంచులపాలనముగిసింది. పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. అయితే పంచాయతీల వద్ద నిధులు లేకపోవడంతో ఆయా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం కష్టంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి అన్ని గ్రామ పంచాయతీలకు నిధులను మంజూరు చేసి పారిశుధ్యపనులు చేపట్టేలా చూడాలని మండల ప్రజలు కోరారు.

# చుక్కల్లోకెక్కిన చక్కని ప్రవీణ్



- అయ్యో ప్రవీణ్ అప్పుడే నూరేళ్లు నిండాయా...!!
- గత నాలుగు నెలల క్రితం జరిగిన ప్రమాదం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం జనసముద్రం న్యూస్ జూన్ 26 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన కర్రీ ప్రవీణ్ వయసు 24 . ఐ టి సి లో ప్రైవేట్ గా పని చేస్తున్న ప్రవీణు ఉద్యోగరీత్యా పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో రామచంద్రాపురం స్టేజి వద్ద తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయం కావడంతో వెంటనే దగ్గరలోని భద్రాచలం హాస్పటల్ కి చేర్పించడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించి వైద్యం కోసం గ్రామస్తులు ,తోటి స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు ఐటిసి కంపెనీ వారు దాదాపుగా 15 లక్షల పైగా ఖర్చుపెట్టి వైద్యం చేపించడం జరిగింది. ఆ తర్వాత వైద్యం కోసం తల్లిదండ్రులకు కావలసిన డబ్బులు లేకపోవడంతో స్వగృహానికి తీసుకురావడం జరిగింది. ఆరోగ్యం రోజు రోజుకు క్షీణించి శుక్రవారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు ప్రవీణ్ మృతి చెందడం, చిన్న వయసులోనే మృతి చెందడంతో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, ఎంతో కన్నీరు మున్నేరు అయ్యారు. చిన్న వయసులోనే ప్రవీణ్ చనిపోవడంతో తల్లిదండ్రులకు తీరని లోటు మిగిల్చింది.

# యువ చేనేత కళాకారుడు కర్నాటి ముఖేష్ ను సన్మానించిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్



చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ జూలై 26 ఉత్తమ జాతీయ చేనేత పురస్కారంకు ఎంపికైన చౌటుప్పల్ మండల కొయ్యలగూడెం గ్రామానికి చెందిన యువ చేనేత కళాకారుడు కర్నాటి ముఖేష్ ను మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ప్రతినిధులు, చేనేత ప్రతినిధులు గ్రామస్తులు శుక్రవారం స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొయ్యలగూడెం చేనేత ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీనివాస్, ప్రతినిధులు కోడి కృష్ణ, గుండు తిరుమలేష్, సంగిశెట్టి రఘు, వై. సతీష్, మాసనం సిద్దయ్య, కోడి వెంకటేష్, కోడి అశోక్,ఏ. కుమార్, గోశిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం.



జనసముద్రం రిపోర్టర్ చిన్నకోడూరు మండలం.జులై 26 : భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో భాగంగా చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఈ రోజు మండల అధ్యక్షులు సూరగోని శేఖర్ గౌడ్ గారి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ చొప్పదండి విద్యాసాగర్ గారు విచ్చేసి కార్యకర్తలకూ దిశనిర్దేశం చేశారు. సూరగోని శేఖర్ గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచ్ లను, ఎం పి టి సి లను, జడ్పీటీసీ లను కైవసం చేసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మాతంగి నాగరాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు అక్కి సంతోష్,మహేష్, మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,సంపత్, మండల కార్యదర్శి మదూరీ రవీందర్, గొల్లపల్లి రాకేష్ రెడ్డీ , మండల అధికార ప్రతినిధి సాయి, ఒ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీను, సీనియర్ నాయకులు పిట్ల పర్శరాములు, మడిపెల్లి బాపన్న, బాలనర్స్ యాదవ్, శివరాత్రి కనకయ్య, సింగిరెడ్డి రాజిరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, బూత్ అధ్యక్షులు రాహుల్ రెడ్డీ, కొలుపుల రాజు, బాలకృష్ణ, రాజు, హరీష్, బీజేపీ నాయకులు భాను, హరీష్ తదితర బీజేపీ, బీజేవైఎం శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ




చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ జూలై 26 దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో దళితుల సంక్షేమానికి 33,124 కోట్లు కేటాయించిన సందర్భంగా చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపాతి అని దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బక్క శ్రీనాథ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, ఇప్ప వెంకటేష్, తగరం నాగరాజు, దొనకొండ కృష్ణ, చెరుకు లింగస్వామి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్ ,దాసరి గణేష్,దొనకొండ జనార్ధన్, ఊదరి రవి, ఊదరి మహేష్, చెక్క పరమేష్,గోపి,బోయ నవీన్,ఎర్ర శ్రీధర్,మధన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram